## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 సంచిక:363 గురువారం,ఆగస్ట్ 7,2025 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


### వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారు: సీఎం చంద్రబాబు

అమరావతి: జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తెలిగ్గా అంగీకరించలేదన్నారు. 2లో ▶

### చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ.. 10 కీలక అంశాలపై కొనసాగుతున్న చర్చ

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 10కి పైగా అజెండా అంశాలతో సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. పేజి 2లో ▶

# చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ..

## 10 కీలక అంశాలపై కొనసాగుతున్న చర్చ

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 10కి పైగా అజెండా అంశాలతో సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఈనెల 15 నుంచి రాష్ట్రమంతటా ఐదు కేటగిరిల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఆమోదం తెలపనున్నారు. ఏపీ ల్యాండ్ ఇనిషియేటివ్స్ అండ్ టెక్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29పై చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. పర్యాటక శాఖ పరిధిలోని 22హెూటళ్లు, రిసార్టులు, క్లస్టర్ల నిర్వహణ కోసం ఏజెన్సీ ఎంపిక నిర్ణయాధికారాన్నీ ఆ శాఖ ఎండీకి కల్పిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. నూతన బార్ లైసెన్స్ పాలసీపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. లిక్కర్ దుకాణాల్లో పర్మిట్ రూములు అనుమతించనున్నారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ కల్పించే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలపనుంది. మీడియా అక్రిడిటేషన్ల కొత్త నిబంధనలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.



### 45 పైసలకే ప్రమాద బీమా..

**ఐదేళ్లలో 27.22 కోట్లు చెల్లింపు: అశ్వినీ వైష్ణవ్**



దిల్లీ: ఇ-టికెట్లతో రైలు టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులు కేవలం 45 పైసల ప్రీమియంతో ప్రయాణ బీమా సదుపాయం పొందొచ్చని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రైల్వే బీమా సదుపాయానికి సంబంధించి సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన పార్లమెంట్‌లో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రయాణికులు ఆన్‌లైన్ లేదా రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తీసుకునే టికెట్‌లో ఈ ఆప్షనల్ ట్రావెల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఈ బీమా పథకం ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకున్న కన్ఫర్మ్‌డ్/RAC ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.

పేజి 2లో ▶

### రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది: సుప్రియా సూలే



వివరాలు 2 లో..

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష





బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు.

మిగతాద్ది 2 లో

- »తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- »42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- »మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- »ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- »బిజెపి, బిఆర్ఎస్ తీరును

### బీసీ సబ్‌ప్లాన్‌పై ఒత్తిడి తెస్తాం

**: భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్**



హైదరాబాద్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. 2 లో

### మహిళా ఎమ్మెల్యే పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటు: హరీశ్‌రావు



హైదరాబాద్: మొట్టమొదటి మహిళా హెూం మంత్రి, సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు.

వివరాలు 2 లో..

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు.

# 'గల్వాన్' ఘటన తర్వాత తొలిసారి!







దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే.

తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది.

చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దుతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

మొదటిపేజీ తరువాయి

50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా



నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని

రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు-ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు.

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు.

బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యే పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

## బీసీ సబ్‌ప్లాన్‌పై ఒత్తిడి తెస్తాం: భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బిల్లు పెట్టి.. దిల్లీలో ధర్నా చేస్తారని తాము అసెంబ్లీలోనే చెప్పామని వ్యాఖ్యానించారు.

## రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది: సుప్రియా సూలే

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: సీఎం అవుతానని రేవంత్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని.. కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మాత్రమే చెప్పారని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. ఒక కార్యకర్త.. జీరో నుంచి సీఎం వరకు ఎదిగారని చెప్పారు.



దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై చేపట్టిన ధర్నాకు సుప్రియా సూలే, డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సుప్రియా సూలే మాట్లాడారు.

"వంచితులు, పీడితుల తరఫున రేవంత్‌రెడ్డి పోరాడుతున్నారు. దేశంలో తొలిసారి 69 శాతం రిజర్వేషన్లను కరుణానిధి అమలుచేశారు. అంబేడ్కర్ మాదిరిగానే కరుణానిధి పేరు సువర్ణాక్షరాలతో లిఖిస్తారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్‌రెడ్డి పేరు కూడా చిరస్థాయిగా నిలిచిపోతుంది. కాంగ్రెస్‌తో శరద్‌పవార్‌కు మంచి అనుబంధం ఉంది. కాంగ్రెస్‌కు మా పార్టీ అండగా నిలుస్తుంది" అని సుప్రియా సూలే అన్నారు.

# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ




విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని సీఎంకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచి సూచన చేశారంటూ నాదెండ్లకు చంద్రబాబు కితాబిచ్చారు. ఆటోడ్రైవర్లతో మాట్లాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో కల్లు గీత కార్మికులకు కేటాయించిన దుకాణాల్లో బినామీలు వస్తే సహించబోనని సీఎం హెచ్చరించారు.

మంత్రులు మెరుగ్గా పనిచేశారు.. ఇక దూకుడు పెంచాలి

"మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా" అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

## చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ.. 10 కీలక అంశాలపై కొనసాగుతున్న చర్చ

మొదటిపేజీ తరువాయి

స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఈనెల 15 నుంచి రాష్ట్రమంతటా ఐదు కేటగిరిల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఆమోదం తెలపనున్నారు. ఏపీ ల్యాండ్ ఇనిషియేటివ్స్ అండ్ టెక్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29పై చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. పర్యాటక శాఖ పరిధిలోని 22హోటళ్లు, రిసార్టులు, క్లస్టర్ల నిర్వహణ కోసం ఏజెన్సీ ఎంపిక నిర్ణయాధికారాన్నీ ఆ శాఖ ఎండీకి కల్పిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. నూతన బార్ లైసెన్స్ పాలసీపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. లిక్కర్ దుకాణాల్లో పర్మిట్ రూములు అనుమతించనున్నారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ కల్పించే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలపనుంది. మీడియా అక్రిడిటేషన్ల కొత్త నిబంధనలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

# 45 పైసలకే ప్రమాద బీమా..

మొదటిపేజీ తరువాయి

ఈ బీమా ప్రయోజనం పొందాలనుకునే వారు టికెట్ బుకింగ్ సమయంలో ఆప్షన్‌ను స్వయంగా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.

'ఈ పథకాన్ని ఎంచుకున్న వారికి అదనపు బీమా కవరేజ్ లభిస్తుంది. ప్రీమియంగా 45 పైసలు మాత్రమే వసూలు చేస్తారు. ఇది టికెట్ ధరతో పాటు చెల్లించాల్సి ఉంటుంది' అని మంత్రి తెలిపారు. అలాగే ప్రయాణికులకు నమోదు చేసుకున్న మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడీకి బీమా పాలసీ వివరాలు అందుతాయని తెలిపారు. పాలసీకి సంబంధించిన నామినీ వివరాలు నమోదు చేసుకునే లింక్ కూడా మెసేజ్ వస్తుందని చెప్పారు. బీమా పాలసీ జారీ, క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి బీమా సంస్థే పూర్తి బాధ్యత వహిస్తుందన్నారు. ప్రయాణికులు, బీమా సంస్థ మధ్యే ఈ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. బీమాను ఎలా క్లెయిమ్ చేసుకోవాలనే వివరాలు సదరు బీమా సంస్థ పంపిన మెయిల్‌లో ఉంటాయని చెప్పారు. ప్రయాణికులు నేరుగా సంస్థతోనే క్లెయిమ్ దాఖలు చేసి పరిష్కరించుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ ఆప్షనల్ ట్రావెల్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద ఐదేళ్లలో మొత్తం 333 బీమా క్లెయిమ్‌లను పరిష్కరించినట్లు మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. రూ.27.22 కోట్లను ప్రయాణికులు లేదా వారి కుటుంబ సభ్యులకు బీమా సంస్థలు చెల్లించాయని పేర్కొన్నారు. ఈ బీమా పథకం ప్రయాణికులకు అనుకూలంగా ఉండే విధంగా రూపొందించామని, తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం అందించడమే లక్ష్యంగా దీన్ని తీసుకొచ్చామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేవలం 45 పైసలకే ఈ బీమా లభించడంతో ఇది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుందన్నారు. "ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్‌లో టికెట్ బుక్ చేసే సమయంలో ట్రావెల్ ఇన్సూరెన్స్ కోసం బీమా ఆప్షన్ పక్కనున్న టిక్ బాక్స్‌ను ప్రత్యేకంగా ఎంచుకొనే పనిలేదు. ఈ ఆప్షన్ డిఫాల్ట్‌గా వస్తోంది. అయితే ఈ ప్రయోజనాలను వద్దనుకున్నవారు మాత్రం ఆ టిక్ మార్క్‌ను తీసేయొచ్చు. దీనికోసం ఎటువంటి అదనపు దరఖాస్తు గానీ, పత్రాలు గానీ అవసరం లేదు" అని మంత్రి పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులర్పించిన జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి అయిన ఈరోజు ప్రభుత్వపరంగా ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కీర్తిశేషులు " ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల విసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఇటి కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కృషిచేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా



మనమందరం కలిసి తెలంగాణ నిర్మాణంలో భాగంగా ప్రమాదాల నివారణ కొరకు వాహనం నడిపే వ్యక్తులు భద్రత చర్యల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలకు అనుగుణంగా వాహనాల నడపాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు పాటు పడ్డప్పుడే జయశంకర్ సార్ లాంటి వారి ఆశయాలను కొనసాగించిన వారము అవుతామని పిలుపునిచ్చారు ఇటి కార్యక్రమంలో ఎం వి ఐ ఇమ్రాన్ ఏ ఎం వి ఐ శ్రీకాంత్ రవాణా శాఖ కార్యాలయం సిబ్బంది రామచంద్రాయ సత్యనారాయణ సతీష్ పల్లవి ప్రశాంతి మధుసూదన్ రెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ లతో పాటు జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు దేవరకొండ నరసింహ చారి కొంగరి మహేష్ కుంచం రాజు పరిగెం శీను తంగళ్ళపల్లి గిరిధరాచారి ఎర్రోజి నరేష్ తదితరులు పాల్గొని అధికారికంగా జయశంకర్ సార్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణతోపాటు మిగతాధికారులు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్కతుర్తి మండల ఎంపీడీవో విజయ్ కుమార్,కూతురు వివాహ వేడుకలో తాజా మాజీ కాంగ్రెస్ నాయకులూ

**జనసముద్రం న్యూస్ హన్మకొండ ఆగస్టు7:**




ఈరోజు ఎల్కతుర్తి మండల ఎంపీడీవో విజయ్ కుమార్, సుధా మాధవి ఏకైక పుత్రిక విష్ణు ప్రియ వివాహం హన్మకొండలోని ARR గార్డెన్ లో జరుగగా నూతన వధువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు, సుఖినే సంతాజి, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మంద సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, అంబాల శ్రీకాంత్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు. హింగే శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, ఎస్సీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శనిగరం స్వరూప, సితార హోటల్ రమేష్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు ప్రభుత్వం

- **8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి రామన్నపేటలో ధర్నా**
- **పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.07)**
**జనసముద్రం న్యూస్ రామన్నపేట:-**





విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిల మీద రాజ్యసభ ఎంపి ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం రామన్నపేటలో విద్యార్థులతో కలిసి మహాధర్నా నిర్వహించారు.విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని,అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని,అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది 8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని,రామన్నపేటలో కాలేజీ బాయ్స్,గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి ఫీజ్ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని ఆయన స్పష్టం చేశారు.చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ,ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి,దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు.ప్రభుత్వ నాయకుల జీతాలకు పెట్టుకోండి ట్రస్ట్ బ్యాంక్ ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.బకాయిలు చెల్లించక బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనిఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్,బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని,ప్రస్తుతం ఉన్న హాస ళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు.విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి.సంక్షేమస్టులకు సొంత భవనాలు నిర్మించాలి.ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి.విద్యార్థుల అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలి.లేని ఎడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేసి రాష్ట్ర ప్రభుత్వంని అట్టుడికి ఇస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం, మోటె నవీన్,మాదం లింగస్వామి, మైపాల్ రెడ్డి, రజాక్, ఉపేందర్, దీపక్, ప్రవీణ్ ,వైష్ణవి, రమాదేవి, విష్ణు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న సానిక్ష ఫౌండేషన్ సేవలు

**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఆగస్టు 6 మెదక్ జిల్లా**



ఈ రోజు సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన భార్గవ్ ఆర్యన్ మరియు శ్రీ లక్ష్మి వారి సహకారం తొ అయిదు రోజుల క్రితం ఆక్సిడెంట్ లొ కాలు కోల్పోయిన నిరుపేద కుటుంబానికి చెందిన బి. రమేష్ కు ఈ రోజు వీల్ చెర్ అందివ్వడం జరిగింది. కాలు కోల్పోయి పూర్తిగా బెడ్ కే పరిమితం అయి ఇబ్బంది పడుతున్న రమేష్ ను మా సహకారం ఎల్లప్పుడు ఉంటుంది.అని సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ ఉప సర్పంచ్ తారాచంద్, పోలీస్ కానిస్టేబుల్ రవిచరణ్, రమేష్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- **పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న వికలాంగుడైన భర్త**
- **మరోవైపు నెలల పసికందు**

**జనసముద్రంన్యూస్, మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, ఆగస్టు 6:**




పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న వికలాంగుడైన భర్త, ఎనిమిది నెలల పసికందు ను పోషించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ కాలం వెలదీస్తుంది ఓ మహిళ. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లికి చెందిన సురేష్ (37) పుట్టుకతోనే అంగువైకల్యుడు. ఒక కాలు పనిచేయకపోయినా కర్ర సహాయంతో నడుచుకుంటూ గతంలో చిన్నపాటి కిరణా దుకాణాన్ని నడుపుతూ కుటుంబాన్ని పోషించాడు. రెండు నెలల క్రితం పెరాలసిస్ వ్యాధి బారినపడి మంచానికే పరిమితమయ్యాడు. అతని భార్య రాధ భర్త, ఐదు నెలల బాబు ప్రణీత్ కుమార్, ఒకటవ తరగతి చదువుతున్న ప్రవళిక కు సేవలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నది. వికలాంగులకు అందించే పింఛన్ డబ్బులు మందులకు కూడా సరిపోవడంలేదని, పెంకుటిల్లులో గడుపుతున్నమని, కూలి పనికి వెళ్లాలంటే పసికందును చూసుకునేవారు లేరని ఆ మహిళ బాధ వరనాతీతం. దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆ మహిళ కోరుతున్నది.

## మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**జన సముద్రం న్యూస్ ఆగస్ట్ 06 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ ల్యాబ్ ఇన్ పేషంట్ వార్డు వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ అంగన్వాడి టీచర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాలలో పిల్లలకు అన్నప్రాసన,అక్షరాభ్యాస కార్యక్రమం

- **ఎల్కతుర్తి అంగన్వాడి కేంద్రం 1 లో తల్లిపాల వారోత్సవాలు.**
- **తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు.**
- **తల్లి పాల ద్వారా పోషకాలు బిడ్డకు అంది శిశువు చక్కగా ఎదుగుతుంది.**
- **చిన్నారులకు మూడు రోజుల ముర్రుపాలు శిశువుకు ఇవ్వాలి.**
- **తల్లిపాలే ఆరు నెలల పాటు పట్టించాలి.**
- **తల్లి పోషకమైన ఆహారము తీసుకోవాలి.**
- **అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్ అంబాల విజయ.**





**జనసముద్రం న్యూస్ 7 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని అంగన్వాడి టీచర్ అంబాల విజయ మాట్లాడుతూ తేదీ : 01,08,2025 శుక్రవారం నుండి తేదీ : 07,08,2025 గురువారం వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపుతున్నాము. ఇందులో గర్భిణీ స్త్రీలు మంచి పోషకాహారం తీసుకుంటే డెలివరీ అయ్యాక పిల్లలకు సమృద్ధిగా పాలు వస్తాయి, పిల్లలకు పాలు సరిపోతాయి మునగాకు, ఆకు కూరలు, రాగులు, సజ్జలు, నువ్వులు, బెల్లం,పండ్లు దానిమ్మ, ఇలాంటివి ఆహారము తీసుకోవాలి బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలి. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. కనీసం 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి, శిశువు పెరిగే కొద్దీ తల్లిపాలతో పాటు పోషక ఆహారం అలవాటు చేయాలి. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ 1 లో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసము, గ్రహ సందర్శనలు చేయనైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన, ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడీ టీచర్ అంబాల విజయ, ఆశలు, రాధిక, రజిత, జమున, సుమలత, గౌతమి, జ్యోతి, లావణ్య, అశ్విని, జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం దుర్గాభవాని, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.07)**
**జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరపున వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం,జీవితాంతం పోరాడిన మహానుభావుడు.ఆయన తెలంగాణ ఉద్యమానికి చైతన్య స్ఫూర్తి, విజ్ఞానం అందించిన నాయకుడు. విద్యావేత్తగా ,ఆందోళనాకారుడిగా, సిద్ధాంతకారుడిగా తెలంగాణ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలకు మార్గదర్శకుడిగా ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)కు మేధో బలంగా,సలహాదారుగా సేవలందించారు



.కేసీఆర్ తోనే తెలంగాణ సాధ్యమవుతుందని బలంగా నమ్మారనన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు నాయకులు ఇట్టబోయిన గోపాల్, కాజా అజీముద్దీన్, ఇస్మాయిల్, అంజాద్ ,పెంట నితీష్ ,వేముల కృష్ణ, సైదులు, సంపత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్

జనసముద్రం న్యూస్ ఆగస్టు7 కరీంనగర్ జిల్లా గంగాధర

గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్ అన్నారు. పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం గంగాధర మండలం మధురనగర్ ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నిలపడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం షెడ్యూల్ ను విడుదల చేశారు. తేది:-10-8-2025 రోజున మధురానగర్, గంగాధర, నారాయణపూర్, నాగిరెడ్డిపూర్ లక్ష్మీదేవి పల్లి,చెర్లపల్లి(ఎన్) తేది:-11-8-2025 రోజున ముప్పిడిపల్లి, సర్వారెడ్డిపల్లి, కొట్ల నరసింహులపల్లి, బూరుగుపల్లి, లింగంపల్లి, ర్యాలపల్లి, చెర్లపల్లి(ఆర్) తేది:-12-8-2025 రోజున కొండయ్యపల్లి, కాచిరెడ్డిపల్లి, వెంకటయ్యపల్లి, ఇస్లాంపూర్ మంగపేట, గోపాల్రావుపల్లి మల్లాపూర్.తేది:-13-8-2025 రోజున కొండన్నపల్లి, కురిక్యాల ఉప్పరమల్యాల, రంగారావుపల్లి తాడిజెర్రి, కాసారం, వెంకంపల్లి, తేది:-14-8-2025 రోజున హిమ్మత్ నగర్, గట్టుభుత్కూర్ గర్షకుర్తి,చిన్న ఆచంపల్లి, పెద్ద ఆచంపల్లి,ఒద్యారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయ శంకర్

- తల్లీ తెలంగాణ విమోచనం కోసం పోరాడిన శిఖరం ఆయన
- తల్లిని మార్చిన తెలంగాణ ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అదోగతి ఆచార్య శ్రీ కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ లోని 4కోట్ల మంది ప్రజల ఆరాధ్య దైవం ఎవరైనా ఉన్నారు అంటే అది జయశంకర్ అన్నారు. దాదాపు ఆరు దశాబ్దాల నుండి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల గురించి పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి తెలియజేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. గల్లి నుండి ఢిల్లీ దాకా డిల్లి నుంచి అమెరికా దాకా తెలంగాణ భావజాలాలను వ్యాప్తి చెందించి ఎంతోమంది విద్యార్థులను వారి మార్గదర్శకంలో నడిపించారు అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాకముందే ప్రొఫెసర్ జయశంకర్ సార్ మరణించడం చాలా






బాధాకరమని తెలంగాణలోని అనువణువులో సద్భండ వర్గాల ప్రజల్లో జయశంకర్ ఆశయాలు కొనసాగుతాయని అన్నారు. జయశంకర్ సార్ అందించిన స్ఫూర్తి తోటి కేసిఆర్ గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్ తీర్చి తీర్చిదిద్దారని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జయశంకర్ జయంతి అట్టహాసంగా నిర్వహించేదని ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జై తెలంగాణ అనని వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం మన దౌర్భాగ్యం అని అన్నారు. ఆంధ్ర పాలకుల నుండి విముక్తి చెంది తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే ఇప్పుడు మళ్లీ పరాయి పాలనలోకి తెలంగాణ వెళ్లి తెలంగాణ తల్లిని మార్చడం అంటే జయశంకర్. ఆత్మ క్షోభిస్తుందని అన్నారు జయశంకర్ సార్ ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టీ వీ సత్యం రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ ఆసిఫ్ నాయకులు ఎల్లా రాజన్న గంగాధర్ దయాల మల్లారెడ్డి దామోదర్ రావు వెంకటేశ్వర్ రావు కొరిగంటి రాము గంగిపెల్లి వేణు గాజుల శ్రీనివాస్ పెండెం గంగాధర్ ప్రతాప్ హరీష్ ప్రణయ్ భగవాన్ బాలే చందు జావిద్ ఫహద్ సల్మాన్ భూమేష్ ప్రశాంత్ విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు సంకోజీ రమణ కర్ర కారుశ్రామిక సంఘం అధ్యక్షులు కుంభోజు నారాయణ, గాదోజు నిరంజన్ ఆచారి పడకండి నరహరి, రంగోజి నారాయణ, పెగడపల్లి శీను, నాంపల్లి రామస్వామి తొగిడి గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పంచాయతీ శాఖలో అవ్యవస్థలు..
# తోటి ఉద్యోగులపై ఫిర్యాదులతో కలకలం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు 6

జిల్లాలోని పంచాయతీ రాజ్ శాఖలో అధికార వ్యవస్థ సరైన పర్యవేక్షణ లోపంతో సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిపాలన విభాగం అధికారి ఉన్నట్టా లేనట్టుగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ ఉద్యోగి అయిన బండ. ప్రసాద్ అనే పంచాయతీ కార్యదర్శి తనే శాఖలో పని చేస్తున్న ఇతర కార్యదర్శులపై వరుసగా ఫిర్యాదులు చేస్తూ విభాగాన్ని వివాదంలోకి నెడుతున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా తెలంగాణ సివిల్ సర్వీస్ రూల్స్ %-% 1964 ప్రకారం విధి నిర్వహణలో ఉన్న వ్యక్తి వినయంగా వ్యవహరించాలి, ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు తగవు. అయినా బండ. ప్రసాద్ ఈ నిబంధనలను అతిక్రమిస్తూ తన



సహచరులపై ఫిర్యాదులు చేసాడు.ఇటీవల పెద్దపాపయ్యపల్లి గ్రామ పంచాయతీ కి విచారణ అధికారి గా డివిజనల్ పంచాయతీ విచారణకు వచ్చిన సందర్భంలో, పిర్యాదులు చేయడము లో,సమాచారం పొందేందుకు ఆర్టీఐ దరఖాస్తు లు వాళ్ళ డిపార్ట్మెంట్ కి పెట్టినప్పుడు బండ. ప్రసాద్ సెలవులో వచ్చాడా...? లేక తన అధికారులకు ముందుగానే సమాచారమిచ్చాడా అన్న విషయాలు క్లారిటీకి రావలసిన అంశాలుగా మిగిలాయి. సీరియస్ గా చూడాల్సిన అంశాలే.ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శుల మధ్య కలహాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగకుండా చూడాలన్న ఉద్దేశంతో, జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు పత్రిక ప్రకటనలో కోరుతున్నారు. అలాగే భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# 42% బీసీ రిజర్వేషన్ బిల్లు అమలుకై చలో ఢిల్లీ కాంగ్రెస్ పోరుబాట

- జంతర్ మంతర్ ధర్నాలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.07)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-

42% బీసీ రిజర్వేషన్ బిల్లుల అమలుకై ఛలో ఢిల్లీ కాంగ్రెస్ పోరుబాటలో భాగంగా ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు భువనగిరి నియోజకవర్గ బీబీనగర్ మండలం కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పెద్దలు గడ్డం బాల్ రెడ్డి,మండల మాజీ



ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,మన్నే బాలరాజు,పంజాల వెంకటేష్ గౌడ్,బొమ్మగోని బసవయ్య గౌడ్,నాయకులు దండెం ప్రభాకర్,పంజాల శ్రీనివాస్ గౌడ్,ఎండి మోయిన్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిఖిల్ రెడ్డి,సోమ శివ,బీబీనగర్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,బుయ్య సంతోష్,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్ టి ఏ అధికారి బద్రు నాయక్. రూ.22,000 లంచం.

- పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )



జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్ టి ఏ కార్యాలయంలో లంచం తీసుకుంటున్న అధికారిపై అవినీతి నిరోధక శాఖ ఏ సీ బీ దాడులు.జగిత్యాల ఆర్ టి ఏ అధికారి బద్రు నాయక్ , తన డ్రైవర్ ద్వారా రూ.22,000 లంచం. పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ ఏ సి బి అధికారులు

# ఢిల్లీలో బీసీల ధర్నా విజయవంతం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు6




స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ ఉపాధి కల్పన రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారీగా బీసీ నాయకులు భారీగా ఢిల్లీకి తరలి వచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు హాజరయ్యారు. కోమటిరెడ్డి పద్మారెడ్డితోపాటు పోతుగంటి శ్రీనివాస్, తమ్మనవేణి రాముల యాదవ్, కానిగంటి మల్లికార్జున్, బుర్ర తిరుపతి గౌడ్, వాసాల తిరుపతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి చాటిన మహనీయులు ఆచార్య జయశంకర్ పూలమాలు అర్పించిన. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్







తెలంగాణ తలెత్తి నిలవాలంటే జయశంకర్ ఆశయాలు నెరవేరాలి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ షాద్ నగర్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు న్యూ సిటీ కాలనీలోని ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీ ఆర్ ఎస్ . తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ న్యూ సిటీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, పార్టీ అధ్యక్షులు నటారాజ్, లక్ష్మణ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

- 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు.
- మృతుని పిల్లల ఉన్నత చదువులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం.



- మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లలిత,చైర్మన్ జననీ.

జనసముద్రం న్యూస్ 7 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబమైన కందుకూరి వీరభద్రయ్య పెద్దల్లుడు రాపాక రమేష్(30) ఇటీవలే అనారోగ్యముతో మృతిచెందగా విషయం తెలుసుకోని వారి కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినారు. ఎల్కతుర్తి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లలిత వారి ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమైన విషయం అని అన్నారు. మా ప్రభుత్వ మోడల్ స్కూల్ లో చదువుకుంటున్న వారి పిల్లల ఉన్నతమైన చదువులకు ఆర్థికంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని మృతుని భార్య మమతకు హామీ ఇచ్చారు మృతుడు రాపాక రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లలిత తో పాటు మోడల్ స్కూల్ చైర్మన్ జననీ, ఉపాధ్యాయులు గ్రామ సమైక్య సంఘం వివో ఏ మహమ్మద్ అమీనా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఈటలను ఎదుర్కోలేక కుట్ర చేస్తున్నారు

- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.07) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లోని మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ తెలంగాణలో 420 హామీలు,6 గ్యారంటీలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన వాటిలో ప్రధానమైనది కల్వకుంట్ల కుటుంబానికి సంబంధించిన అవినీతిని వెలికి తీయడం వారిని శిక్షించడం,కానీ రాజకీయ పదవీ కాంక్ష తప్ప పరిపాలనతో ప్రజల జీవితాలను బాగు పరచాలనే బుద్ధి మాత్రం లేదు. అహంకార, కుటుంబ మరియు విచ్చలవిడి అవినీతికి పరాకాష్ట అయిన కేసీఆర్ కుటుంబాన్ని అటు తర్వాత అంతకన్నా పది రెట్లు అసమర్థుడు రేవంత్ రెడ్డి పాలన చూసిన ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పతాక స్థాయిలో పనిచేసిన బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక లాంటి ఈటల రాజేందర్ పై బట్ట కాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్న నీచుడు రేవంత్ రెడ్డి అన్నారు.రేవంత్ తప్పులను ప్రశ్నిస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న బీజేపీని,ఈటల రాజేందర్ ని ఉత్తుత్తి లీకులతో ప్రజల్లో బద్నాం చేసే కుట్ర మాత్రమే అని,దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వంలో అయినా నిర్ణయాలు మంత్రివర్గ ఉమ్మడి బాధ్యతగా ఉంటాయి.రాజ్యాంగంలో ఆర్టికల్ 164(2) ఇదే అంశాన్ని స్పష్టం చేస్తుంది.మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి నాటి కేసీఆర్,నేటి రేవంత్ రెడ్డి,మంత్రి సహచరుడు తుమ్మల నాగేశ్వరరావు సభ్యులే,మరి



ఆ తుమ్మల నాగేశ్వరరావు ను ఎందుకు విచారణ కమిటీ పిలవలేదు.నాటి కేసీఆర్ హయాంలో ఆర్థిక మంత్రిగా నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిపారా...?అటువంటి ఆర్థిక అవకతవకలకు మాత్రమే ఈటల రాజేందర్ బాధ్యులు.కానీ రేవంత్ రెడ్డి మాత్రం భారాసా అవినీతిని నిరూపించలేక ఆ నెపాన్ని బీజేపీలో ఉన్న ఈటలపై నెట్టివేస్తున్నారు.రాష్ట్రంలో కేసీఆర్ సొంత కొడుకు కేటీఆర్ అయితే దత్త పుత్రుడు రేవంత్ రెడ్డి అని,దత్త పుత్రుడు రేవంత్ ఉన్నన్ని రోజులు కేసీఆర్ అండ్ కో జీవితాంతం సేఫ్.ప్రముఖ నటుడు సూర్య నటించిన సినిమా సింగం సినిమాలో బైట ప్రపంచానికి బద్ద శత్రువులుగా కనిపించే ఇద్దరు విలన్ల లోలోపల ఒక్కటే,అదే విలన్ల పాత్ర ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మరియు కేసీఆర్ పోషిస్తూ ప్రజల్ని మభ్య పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారు.రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు కాబట్టి,పీసీసీ అధ్యక్షుడిగా గత ప్రభుత్వంపై చేసిన అన్ని ఆరోపణలు న్యాయస్థానాల్లో వేసిన కేసులు ఏ ఒక్కదానిపై విచారణ కేసీఆర్ కుటుంబ అవినీతిని నిరూపించే విధంగా కాకుండా,కేవలం డైలీ సీరియల్ ను తలపించేలా ఉంది.గత ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తూ న్యాయస్థానాల్లో వేసిన పదుల పిల్స్ (పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్స్) లో ఒక్కదానిపైన అయిన రేవంత్ ముఖ్య మంత్రిగా తన పాజీటీరుతో నిరూపించాడా..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాజీవ్ గాంధీ బోఫోర్స్ కుంభ కోణం,దాణా కుంభకోణంలో లాలూ ప్రసాద్ యాదవ్,శిబూ సోరెన్,మధు కోడా, జయలలిత, వంటి నేతల కేవలం వారిపై మాత్రమే కేసులు నమోదు చేసిన పరిస్థితి.సీఎం కాక ముందు మీడియా ముందు అడ్డగోలుగా ఆరోపణలు చేసే వ్యక్తి నేడు అన్ని లీకులు చిట్ చాట్ ల పేరుతో సోది చెప్తున్నాడు.మరొక వైపు ఆ చిట్ చాట్ లపై న్యాయస్థానాలు మొట్టి కాయలు వేస్తే మాత్రం,అవి తాను అన్న మాటలు కావు అని తప్పించుకునే ప్రయత్నం చేసే పిరికిపంద రేవంత్ రెడ్డి అని అన్నారు.కాళేశ్వరం విచారణ కమిటీ ఇచ్చిన పూర్తి నివేదిక ప్రజా బహుళ్యంలో పెట్టాలి.తప్పించి పది పేజీలు తెచ్చి ప్రజలను మోసం చేసే ప్రయత్నం మానుకోవాలి.గతంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేసి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో పెద్ద ఎత్తున తెచ్చిన అప్పులకు ఆద్యుడు ఐఎఎస్ రామ కృష్ణరావు పేరును మాత్రం కమిటీ రిపోర్ట్ లో ఎందుకు పేర్కొనలేదు.కేసీఆర్ హామంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా అప్పుడైన వ్యక్తి నేడు రేవంత్ రెడ్డికి అదే తరహా అప్పులు తేవడంలో సహకరిస్తూ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యి,రేవంత్ సర్కారుకు ప్రాణ వాయువు అయ్యిండు.బలహీన వర్గాల గొంతుక ఈటల రాజేందర్ మాత్రం కంటగింపు అయ్యిండు.ఈ సమావేశంలో బిజెపి సినియర్ నాయకులు కాలేరు రామోజీ,మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ అద్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్,మల్లిఖార్జున్,జైపాల్ రెడ్డి, ఘట్కేసర్ మండల కార్యదర్శి రమేష్ నాయుడు, ఓబిసి మోర్చ అధ్యక్షులు సత్యనారాయణ, మరియు స్థానిక బిజెపి నాయకులు మచ్చేందర్ రెడ్డి, మహేష్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్

జనసముద్రం న్యూస్ ఆగస్టు7 కరీంనగర్ జిల్లా గంగాధర



గంగాధర మండల బిజెపి అధ్యక్షులు పంజాల ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రోజు ప్రత్యేకంగా బండి సంజయ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపి మండలం లో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు, మధురానగర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ గంగాధర మాజీ ఎంపిటిసి పెరుక శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించిన అనంతరం స్వీట్లు పంపిణి చేశారు వారి వెంట బిజెపి నాయకులు హర్ష రాజు, రాజేంద్రప్రసాద్, ఆకుల మనోహర్ పటేల్, తల రాజశేఖర్, అనిల్ , శివ తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు

# నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారం పంచాయతీ కార్యదర్శి పవిత్ర

జన సముద్రం న్యూస్ 6 ఆగస్టు నాగర్ కర్నూల్ జిల్లా మండలం బిజినేపల్లి గ్రామం ఖానాపూర్



అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారమని పంచాయతీ కార్యదర్శి పవిత్ర అన్నారు బుధవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని మూడు అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీ వెంకటేశ్వర్లు తో కలిసి ఆమె పాల్గొని గర్భిణి బాలింత కిశోర బాలికలకు అవగాహన కల్పించారు తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టుకోవడం వల్ల అనేక పోషకాలు కలిగి బిడ్డ ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాధమ్మ విజయలక్ష్మి సుమతి ఏఎన్ఎంలు కళావతి ఆశా కార్యకర్తలు కవిత శారద మల్లిక అంగన్వాడి హెల్పర్స్ పద్మ పార్వతమ్మ రావేపు విద్యార్థినిలు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ,

- వైద్యుల హాజరు, మందుల నిల్వలపై కలెక్టర్ ఆరా,
- ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయో కలెక్టర్ పరిశీలన,
- పేషెంట్లతో నేరుగా మాట్లాడిన కలెక్టర్,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

జన సముద్రం న్యూస్ 6 ఆగస్టు నాగర్ కర్నూల్ జిల్లా మండలం బిజినేపల్లి





బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, ఔషధాల నిలువలను కలెక్టర్ పరిశీలించారు. బిజినపల్లి మండల కేంద్రంలోని గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వైద్యులు, సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజు కి ఓపి కి ఎంత మంది వస్తున్నారు అని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు. అన్నిమందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు, అవసరమైన మందులను అందుబాటులోఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని, మంచిగా చూస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ ఆసుపత్రి లోఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయని ఎన్ని నార్మల్ ప్రసవాలు జరిగాయని, జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, వైద్యులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేలా క్షేత్రస్థాయిలో వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఘనపూర్ మాజీ సర్పంచ్ సంజీవ గౌడ్ ని పరామర్శించిన తాళికోట హరికృష్ణ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.07) జనసముద్రం న్యూస్



ఘనపూర్ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ ని వారి స్వగృహంలో కలిసి పరామర్శించి,వారి ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్న తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ.వీరితోపాటు నాగారం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమా శంకర్ గౌడ్.

# చిగురుమామిడిలో జయశంకర్ సార్ జయంతి

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 7,



విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ హాజరయ్యారు నాయకులు మాట్లాడుతూ జయశంకర్ గారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి వైపు పయనించాలని ప్రతి మండల కేంద్రంలో జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటు చేయాలని పాఠ్యపుస్తకంలో ఆయన జీవిత గాధను ప్రచురించాలని కోరారు ఈ కార్యక్రమంలో చిగురుమామిడి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, విశ్వకర్మ నాయకులు చొప్పదండి సుధాకర్, అనువోజు చిరంజీవి, ఇంద్రయ్య, గొల్లపెల్లి తిరుపతయ్య, కందుకూరి సత్యనారాయణ, శ్రీరామోజు రాములు, వడ్లూరి రాజయ్య, వడ్లూరి నరేష్, చొప్పదండి రాజయ్య, సాయి కృష్ణ, భరత్, బహుజన నాయకులు కూతాడి కొమురయ్య, నిలిగొండ కిషన్, పెనుకుల తిరుపతి ,వేల్పుల సదానందం, మార్క రాజ్ కుమార్, మల్లం బాలయ్య, రాజయ్య, వెంకటరాజం, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు

# నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వాడాలి

- జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

జన సముద్రం న్యూస్ ఆగస్టు 6 నాగర్ కర్నూల్ జిల్లా మండలం బిజినేపల్లి గ్రామం పాలెం



ఈనెల 11 వ తారీకు అనగా (సోమవారం) రోజున జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పునస్కరించుకొని బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఎస్వీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు గ్రామంలోని అన్ని పాఠశాలల మరియు అంగన్వాడి కేంద్రాల యందు ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసుగల బాలబాలికలు ప్రతి ఒక్కరూ ఈనెల 11 వ తారీఖున ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్స్ సంవత్సరానికి అనగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య ఆరోగ్యశాఖ తరపున ఇచ్చే టాబ్లెట్స్ వాడినట్లయితే నులిపురుగుల నుండి వచ్చే వేదల పట్ల రక్షణ పొందవచ్చు అని సూచించారు నులిపురుగులు రాకుండా ఉండాలంటే కూరగాయలు పండ్లు పరిశుభ్రమైన నీటితో కడిగిన తర్వాత భజించాలి. ఆరుబయట మలవిసర్జన చేయవద్దు పాదరక్షలు లేకుండ తిరగరాదు గోళ్లు వారానికి ఒకసారి కత్తిరించుకోవాలి భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలి స్ట్రీట్ ఫుడ్ తినవద్దు మైదా కూల్ డ్రింక్స్ వంటివి కూడా వాడవద్దు అని తెలియజేశారు ఇంటిలో తయారుచేసిన వేడి వేడి ఆహార పదార్థాలను భుజించాలని సూచించారు వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఫిల్టర్ వాటర్ అందుబాటులో ఉన్నవారు త్రాగాలి లేనివారు గోరువెచ్చని నీటిని కాచి చల్లార్చి తర్వాత తాగాలి త్రాగాలి నులిపురుగులు ఉన్న విద్యార్థిని విద్యార్థులు బలహీనంగా ఉంటారు రక్తహీనత ఉంటుంది అప్పుడప్పుడు కడుపులో నొప్పి వస్తుంది నీరసంగా ఉంటారు మలద్వారం దగ్గర దురద ఉంటుంది ఆకలి మందగిస్తుంది పై లక్షణాలు ఉన్న విద్యార్థినిలు నులిపురుగుల నుండి ఆరోగ్య శాఖ వారు అందించే టాబ్లెట్లు వాడి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఏఎన్ఎం గజవర్ధనమ్మ ఆశా వర్కర్లు పార్వతి జయమ్మ వరలక్ష్మి షమీం విజయ లీల మరియు పాఠశాల కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

# ఘనంగా అడ్వాన్స్ కుంభం కీర్తి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా




భువనగిరి పట్టణంలో స్థానిక ఏకే ప్యాలెస్ లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మరియు భువనగిరి శాసనసభ్యులు కుమార్తె కుంభం కీర్తి రెడ్డి అడ్వాన్స్ గా జన్మదిన వేడుకలు వస్తువుల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారి జన్మదిన వేడుకల గుర్తుగా ఉప్పుతో తయారు చేసిన బొమ్మ ను బహుకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలను సంస్థ



చైర్మన్ అవైస్ చిస్తీ . ఎండి మజార్ సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్, చల్లగురుగుల రఘుబాబు ఇరపాక నరసింహ , లైక్ హైమద్ అత్తర్ శీను గంగాదేవి యాదగిరి శ్యామ్ గౌడ్ పెంట ప్రవీణ్ గ్యాస్ చిన్న,, శ్యామల రవీందర్ జితేందర్ కోళ్ల గంగాధర్ వినుస్ పోకల యాదగిరి, చుక్క స్వామి శివకుమార్ గూమిడి రమేష్ కార్తీక్ నరాల నిర్మల, పోతంశెట్టి మంజుల శ్రీలత, స్వాతి, పోతున్నక్ సన్నీ, మసూద్ యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి సమేత బ్రహ్మసూత్ర నీలకంఠ స్వామి తృతీయ వార్షికోత్సవం

- అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.07) జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో శ్రీ శ్రీ మహంకాళి సమేత బ్రహ్మసూత్ర నీలకంఠ స్వామి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణము వేద పండితులచే నిర్వహించబడింది.కళ్యాణంలో ఆలయ ధర్మకర్త ఓరుగంటి కవితా వెంకటేష్ గౌడ్ దంపతులతో పాటు,ఉప సర్పంచ్ రాజు దంపతులు,ఎంపీటీసీ నగేష్ దంపతులు,వార్డు మెంబర్లు దంపతులచే కళ్యాణం నిర్వహించబడింది.కళ్యాణంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని



తిలకించినారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఓరుగంటి కవిత వెంకటేష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,కందుల కుమార్,శంకర్ గౌడ్,ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్,ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మండల మాజీ వైస్ ఎంపీపీ గ్యార లక్ష్మయ్య,ఘట్కేసర్ మండల జెడ్పీటీసి మంద సంజీవరెడ్డి,బోడుప్పల్ మాజీ డిప్యూటీ



మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,కొర్రెముల గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులు,కో ఆప్షన్ నెంబర్లు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కంచి పిఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి ఉపదేశిండు. ఈశ్వర ఉపాసకులు బ్రహ్మశ్రీ మోత్కూరి వాసుదేవ శర్మ వారిచే కళ్యాణము జరిపించబడింది.

# ప్రొఫెసర్ జయశంకర్,మాజీ కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ చిత్రపటాలకు నివాళులర్పించిన వైయస్సార్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.07) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లో మలి దశ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మరియు బీజేపీ జాతీయ నేత మాజీ కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని అవుషాపూర్ లోని ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాసంలో జయశంకర్ మరియు సుష్మా స్వరాజ్ ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాలేరు రామోజీ,మాజీ ఎంపీటీసీ ఏనుగు లక్ష్మారెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్,జిల్లా నాయకులు కృష్ణ గౌడ్,మల్లికార్జున్,జైపాల్ రెడ్డి,ఘట్కేసర్ మండల కార్యదర్శి రమేష్ నాయుడు,ఓబీసీ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ మరియు స్థానిక బిజెపి నాయకులు మచ్చేందర్ రెడ్డి,మహేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల యుద్ధనౌక గద్దర్ వర్ధంతి ఘనంగా గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి జిల్లా కేంద్రంలో నందు యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్థూపం దగ్గర యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి ఘనంగానివాళి అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ అవైసి చిస్తీ,మరియు స్టేట్ సేవాలాల్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ డిసిసి ప్రధాన కార్యదర్శి మదన్ యాదాద్రిజిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ తదితరులు మాట్లాడుతూ యుద్ధనౌక గద్దర్ పోరాటం చిరస్మరణమైనది



ఆయన యొక్క భావజాలంతో ఆయన గానంతో విప్లవకమైన సమస్యలపై పోరాటం అలుపెరుగనిది ఆయన జీవితం ప్రజలకు అంకితం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలపై అనేక వేదికలపై పాటలతో జనాన్ని చైతన్యవంతం ఆయన ఒక గొప్పతనం మరియు రాష్ట్ర తెలంగాణ ప్రజలు మరువలేని గాయకుడిగా ఉండిపోతున్నాడు కావున రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ కూతురికి శాసనసభ పోటీకి అవకాశం ఇచ్చింది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అవార్డ్స్ గద్దర్ అవార్డుసుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయన గుర్తింపుగా తీసుకుంది కావున ఆయన లేని లోటు తెలంగాణ ప్రజలకు ఒక బాధాకరం ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి ఎంపీ యువసేన అధ్యక్షులు ఈరకారికారిశ్రీనివాస్సిరికొండ శివకుమార్ గుమ్మిడిల రమేష్ శివ మండల్ బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుబత్తిని జితేందర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ విడుదల,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7:**



ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి నాయకులు జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి చేతుల మీదుగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వాల్ పోస్టర్ ను బుధవారం రోజున విడుదల చేశారు, ఆదివాసి నాయకుడు బైర్నేని అశోక్ మాట్లాడుతూ ఆగస్టు 9న మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా వైశ్య భవన్ లో వేడుకలు నిర్వహిస్తున్నట్టు జిల్లా నుండి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు భీమిని సంజీవ్, రఘు, రామకృష్ణ పాల్గొన్నారు

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుక్కల బెడద.

- పట్టించుకోని సంబంధిత అధికారులు.

**జనసముద్రం న్యూస్ 7 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుక్కలు పదుల సంఖ్యలో ప్రతి వాడ వాడకు వీర విహారం చేస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయి. ఈరోజు సుందరయ్య కాలనీ సిఐ ఆఫీస్,మార్కెట్ కమిటీ సమీపంలో కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయురాలు దామెర గ్రామానికి చెందిన జక్రిపోతుల అరుణ భర్త రమేష్ ఇద్దరు దంపతులు బండిమీద వెళుతున్న క్రమంలో కుక్కలు బండికి అడ్డు పడడంతో ఇద్దరు దంపతులు బండి పై నుండి కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి, వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రతిరోజు కుక్కలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు కాలనీవాసులు తెలియజేస్తున్నారు.

# ఘటనలపై తెలంగాణ సర్కార్ నిర్లక్ష్యం. గురుకుల రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఫుడ్ ఫైసన్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్**

గురుకుల, రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థుల జీవితాలతో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ చెలగాటమాడుతోంది. రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. 2024 నుంచి ఇప్పటి వరకు ఫుడ్ పాయిజన్ ఘటనల వల్ల సుమారు 50 మందికి పైగా విద్యార్థులు మరణించడం ఆందోళన కలిగించే అంశం. ఫుడ్ పాయిజన్ ఘటనపై జూలై 28, 29వ తేదీల్లో ఏకంగా జాతీయ మానవహక్కుల సంఘం బహిరంగ విచారణ జరిపి ఫిర్యాదులు స్వీకరించిందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఇన్ని ఘటనలు జరుగుతున్నా సర్కార్‌కు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో పిల్లలకు, పేద విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అవసరం లేదని నిర్ణయానికి సర్కార్ వచ్చినట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సర్కార్‌కు అప్పు పుట్టడం లేదని, రాష్ట్రాన్ని నడిపేందుకు డబ్బు లేదని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి. డబ్బు లేకపోవడం వల్లే విద్యార్థులకు పంపిణీ చేసే ఆహార నాణ్యత విషయంలో సర్కార్ రాజీ పడిందనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి. ఇది ఇలా వుంటే జూలై



25న నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ బీసీ రెసెడెన్షియల్ పాఠశాలలో సుమారు 100 మంది బాలికలు ఫుడ్ పాయిజనింగ్ కారణంగా అస్వస్థతకు గురయ్యారు. అంతకు ముందు జూలై 20న సంగారెడ్డి జిల్లా మోర్గి మోడల్ స్కూల్ హాస్టల్‌లో రాత్రి భోజనం తిని సుమారు 12 మంది అనారోగ్యానికి గురయ్యారు. ఇక జూలై 14న నల్గొండ జిల్లా ఆశ్రమ గురుకుల పాఠశాలలో 40 మంది ఫుడ్ పాయిజన్ ఘటనలో ఆస్పత్రి పాలవ్వగా, వికారబాద్ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అన్నంలో పురుగులు వచ్చాయంటూ విద్యార్థినులు నిరసనకు దిగారు. ఒక్క జూలైలోనే ఇన్ని ఘటనలంటే మిగతా నెలల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇదంతా చూస్తుంటే ఫుడ్ పాయిజన్ ఘటనలను సర్కార్ సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదని ప్రతిపక్షాలు నిప్పులు చెరుగుతున్నాయి. గతేడాది కుమురం భీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలో 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో సీ శైలజ(16) అనే విద్యార్థిని తీవ్ర అనారోగ్యానికి గురికాగా ఆమెను హైదరాబాద్ నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా మరణించింది. సర్కార్ చిత్తశుద్ధి ఉంటే గతేడాది ఘటనను సీరియస్‌గా తీసుకుని ఫుడ్ పాయిజన్ ఘటనలకు చెక్ పెట్టేదని విమర్శలు గుప్పిస్తున్నాయి.. ఫుడ్ పాయిజన్ ఘటనలపై సర్కార్ ఏదో మొక్కుబడిగా చర్యలు తీసుకుంటున్నట్టు కనిపిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ కోసం పేరుకే ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. గతేడాది నవంబర్ 27న సంస్థాగత స్థాయిలో ఫుడ్ సేఫ్టీ కమిటీలు, జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది కదా మరి ఘటనలు ఇంకా తగ్గు ముఖం పట్టడం లేదని ప్రశ్నిస్తోంది. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు చెక్ పెట్టేలా చర్యలకు సర్కార్ ను ఆదేశించాలని హైకోర్టు తలుపు కూడా తట్టింది. ఇక రోడ్లు బాగా లేకున్నా, పాలన బాగా లేకున్నా, అసలు మౌలిక సదుపాయాలు లేకున్నా ఎలాగోలా బతికగలం. కానీ విద్య కోసం వచ్చి ఇలా విద్యాలయాల్లోనే ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి మా పిల్లలు మరణించే రాష్ట్రంలో మేము ఉండలేమంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీళు పెడుతున్నారు. మరిన్ని ప్రాణాలు పోక ముందే సర్కార్ మేల్కొని ఫుడ్ పాయిజన్ ఘటనలకు చెక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు.

# గర్భవతులకు ఘనంగా సీమంతం



మండల పరిధిలోని గండిపాలెం హరిజనవాడ అంగన్వాడి స్కూల్ నందు బుధవారం గర్భవతులకు సీమంతం నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ కార్యకర్త నల్లిపోగు సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య సహకారంతో గ్రామ దత్తత స్వీకర్త మండల ఉపాధ్యక్షులు గుంటుపల్లి మాలకొండయ్య 15 వేల రూపాయలకు పైగా అంగన్వాడి సెంటర్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయంతో 12 మంది బాలింతలకు గర్భవతులకు చీర జాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. తల్లిపాల విశిష్టత గురించి అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం తరఫున అందిస్తున్న పలు రకాల సేవలు గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం గ్రామ సర్పంచ్ జి కల్పన, ఉపసర్పంచ్ భారతి సూపర్వైజర్ అనిత, అంగన్వాడి వర్కర్ల లీడర్ (బీఎంఎస్) చాంద్ బేగం స్టాఫ్ నర్స్ శైలజ రాణి ఎంఎల్ హెచ్పి మెర్సీ , గండిపాలెం అంగన్వాడి వర్కర్ మహాలక్ష్మి, మమత నాగరత్నమ్మ, సహాయకురాలు శోభ పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం



కొండాపురం మండలంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం తూర్పు యర్రబల్లి ,గరిమనపెంట, పంచాయతిలోని సెక్టారు చల్లగరిగల అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల తల్లులు గర్భవతులు అంగన్వాడి సిబ్బంది తో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సి డి పీ ఓ పద్మజ కుమారి పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 06న ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు అంగన్వాడీ కేంద్రంలో అందించు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా బాలింతలు గర్భవతులు తీసుకొని మీ ఆరోగ్యాలని కాపాడుకోవాలని గర్భవతులకు బాలింతలకు అంగన్వాడీ కేంద్రంలో అందించు బియ్యము, కందిపప్పు, ఆయిల్ ,రాగి పిండి, అటుకులు, బెల్లం, కోడిగుడ్లు తదితర వస్తువులు అందించారు వీటిని మీరు ఇంటికి తీసుకువెళ్లి ఇంట్లో వాళ్ళందరికీ పంచకుండా మీరే ఆహారంతో కలిపి తీసుకొని మీ ఆరోగ్యాలని కాపాడుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి,అంగన్వాడి కార్యకర్తలు సురేఖ ,ఏ పావని ,పి సుజాత ,జి నహీన ,కే జయమ్మ ,ఎం కృష్ణవేణి గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారి సేవలు మరువలేనివి, పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7:**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఏర్పాటు కోసం జయశంకర్ తన ఆస్తిని జీవితాన్ని



అంకితం చేశారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారి కృషి ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిఎం (పి సి ఎస్) చీఫ్ (ఓ ఏం) ఎం. నరసింహారావు,



గుర్తింపు సంఘం ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, ఏజీఎం (సోలార్) శ్రీనివాస్, డీజీఎం (సివిల్) ఆజాజుల ఖాన్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, డీజీఎం. పంతుల. సీనియర్ పర్సనల్ మేనేజర్ ఠాగూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు

# జయశంకర్ సార్ గొప్ప పోరాట యోధుడు

- ఆయన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశారు..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



జనసముద్రం న్యూస్ ఆగస్టు 7,కరీంనగర్

తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ గొప్ప పోరాటయోధుడు అనీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

బుధవారంజయశంకర్సార్జయంతినిపురస్కరించుకొని కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటం వద్ద వెలిచాల రాజేందర్ రావు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన కృషిని రాజేందర్ రావు స్మరించుకున్నారు.

ఈసందర్భంగావెలిచాలరాజేందర్రావు మాట్లాడుతూ తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా జీవించి కోట్లాదిమంది ప్రజల్లో సార్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు.

స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఎజెండాను ఆయన ఎప్పటికీ వదిలిపెట్టలేదని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కర్త కర్మక్రియగావ్యవహరించారనీ,ఆయనసారథ్యంలో తెలంగాణ రాష్ట్రంసిద్ధించిందనిపేర్కొన్నారు.

స్వరాష్ట్రం కోసం ప్రజలు కన్న కలలు నిజం చేసిన చేసిన మహనీయులు జయశంకర్ సార్ అనీ, తెలంగాణ ఉద్యమంలో అందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని గుర్తు చేశారు.

మా తండ్రి జగపతిరావుతో జయశంకర్ సార్ కు ప్రత్యేకఆత్మీయత..అనుబంధం ఉందనీ, అనేకమార్లు మా ఇంటికి సార్ వచ్చారని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆయన మార్గదర్శకంగా నిలిచారని రాజేందర్ రావు గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని రాజేందర్ రావు కోరారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్స్ నేతి కుంట యాదయ్య, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల నర్మదా నర్సన్న, కోటగిరి భూమా గౌడ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తాండ్ర శంకర్, అనంతల రమేష్ పటేల్ గుమ్మడి రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు

### ఆమనగల్ లో గద్దర్ రెండవ వర్ధంతి కార్యక్రమం నిర్విహించారు.

జనసముద్రం న్యూస్ ఆగస్టు 7

కల్వకుర్తి విగ్రహ నిర్మాణ కమిటీ. కన్వీనర్. లక్ష్మణ శర్మ. మరియు.మెడికల్ షాప్ రామ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో లో ప్రజా కవి గాయకులు గద్దర్ రెండవ వర్ధంతి కార్యక్రమని నిర్వహించడం జరిగింది.

ప్రజా యుద్ధనౌక గద్దర్ ఈదేశం లో అణగారిన హక్కుల పాటగ ప్రజల బతుకు బాటగా తన అట పాట ద్వారా నిరంతరం చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముందు వరుసలో నిలబడి కొట్లాడిన వేక్తి ఇలాంటి ప్రజా కవి నేడు లేక పోవడం మన తెలుగు సమాజానికి తీరనిలోటని వారి ఆశయాలు ఆలోచనలు ప్రజలోకి తీసుక వెళ్లాలని లక్మణ శర్మ అన్నారు. త్వరలో కల్వకుర్తి పట్టణంలో ఆవిష్కరణ చేయబోతున్న గద్దర్ అన్న విగ్రహ సభకు మీరందరూ సహకరించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో..

జక్కగోపాలు కవి గాయకులు. బిక్షపతి. బొజ్జన్న సుధాకర్. రజితక్క.సాత్రి నరసింహ. శేఖర్. సుకుమార్.రవి.యాదయ్మిడ్జిల్ శంకర్.రామస్వామి



మేస్త్రి వెంకటయ్య. సువర్ణ.టి. రాములు.మరియ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆకల దాహార్తిని తీర్చితున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్.

- ఎన్టీఆర్ క్యాంటీన్ కు ప్రజలనుంచి విశేష స్పందన.
- పేదలకు ఐదు రూపాయలకు కడుపు నింపేలా ఆత్మ సంతృప్తి.
- జిల్లాలోనే ముందు పిఠాన నిలిచిన కళ్యాణదుర్గం, హిందూపురం, కేంద్రాలు.
- ప్రభుత్వానికి హర్షం, అభినందిస్తున్న పేదలు.
- ఆచరణలో సత్ఫలితాలు ఇస్తున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్





కుందుర్పి, ఆగస్ట్, 7,జన సముద్రం న్యూస్:

పేదలకు ఆకలి దాహార్తిని తీర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ పేదలు ప్రజలకు చాలా చక్కగా దోహదపడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ను కుందుర్పి గ్రామ సీనియర్ జర్నలిస్టు ,బి, కోదండ రాముడు సందర్శించారు. పేదలతో పాటు సీనియర్ జర్నలిస్టు ఐదు రూపాయలు డబ్బు ఇచ్చి టోకెన్ కొనుగోలుచేసి, మధ్యాహ్నం లంచ్ ను అరిగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ క్యాంటీన్లో రుచికరమైన సూచి శుభ్రత నాణ్యత కలిగిన భోజన సౌకర్యం చాలా గొప్పగా ఉందని ఆత్మ సంతృప్తి వ్యక్తం చేసి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నేడు రూ,100 లు,70లు,50లు డబ్బు ఇచ్చిన భోజనం సౌకర్యంలో వినియోగదారులకు ఆత్మ సంతృప్తి లేదన్నారు. కానీ అన్న కాంటీన్ భోజనం చేసిన లబ్ధిదారులు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సేవలు భేష్ అని నాణ్యత ప్రమాణాలు కలవని కితాబు ఇచ్చారు. క్యాంటీన్లో నిత్యం ఉదయం బ్రేక్ఫాస్ట్ ను 700 మందిని, మధ్యాహ్నం 800 మందిని, రాత్రి డిన్నర్ 250 మందిని పేద ప్రజలు సద్వినియోగంను చేసుకుంటున్నారు. నిత్యం కళ్యాణదుర్గం అన్న క్యాంటీన్లో సుమారు 1750 నుంచి 2000 మంది దాకా మూడు పూటలా పేదల కడుపు నింపేలా పల్లె నుంచి పట్టణానికి వ్యాపారానికి వచ్చిన వారు ఈ పథకాన్ని సద్విని చేసుకోవడం చాలా గొప్ప విషయం. మన జిల్లాలోనే కళ్యాణదుర్గం,

హిందూపురం అన్న క్యాంటీన్ కేంద్రాలు రెండు ముందు పీఠాన నిలిచాయని ఆ నిర్వాహకులుచే సమాచారం తెలుస్తుంది. ఈ పథకం వల్ల పేద ప్రజలు వివిధ పనులనిమిత్తం గ్రామీణ ప్రాంతాల నుంచి నియోజకవర్గ కేంద్రాన్ని సందర్శిస్తారు. అలాంటి తరుణంలో పేదరికం కారణంగా వీరు బయట హోటల్ భోజనం అరగించడానికి అధిక డబ్బు చెల్లించవలసి ఉంది. పేదలు ఆర్థికంగా వెనకబడగా భోజనం చేయలేక పస్తులు ఉన్న రోజులతో వారి గ్రామానికి వెను తిరిగి వచ్చిన రోజులు లేకపోలేదు. ప్రజలలోను అన్న క్యాంటీన్లకు సత్ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లా ,తాలూకా స్థాయిలో మాత్రమే అనేక ఎన్టీఆర్ అన్న కేంద్రాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. తద్వారా అన్న క్యాంటీన్లను మండల కేంద్రంలోని సైతం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తుంది. అన్న క్యాంటీన్ అమలు పరిచిన ఏపీ సీఎం, చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి ,పవన్ కళ్యాణ్, అనంత ఎంపీ, అంబికా ,లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేందర్ బాబులకు పేదలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఏది ఏమైనా 100లు రూపాయలు భోజన సౌకర్యం ప్రజలకు సంతృప్తి ఇస్తుందో లేదో తెలియదు కానీ, ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలకే ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా భోజన సౌకర్యం మాత్రం పేదలను హృదయాలను ఆత్మ సంతృప్తి ఆనందం కలిగించేలా హృదయన్ని హత్తుకుపోయేలా ఆకట్టుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు.

# మొగిలీశ్వర స్వామి సేవలో శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్

జనసముద్రం బంగారుపాళ్యం అక్టోబర్ 7

చిత్తూరుజిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి వారిని రాష్ట్ర శాలివాహన (కుమ్మరి) కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ దర్శించుకోవడం జరిగింది.

ఆయనకు ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతంపలికిదర్శనఏర్పాట్లుగావించి తీర్థప్రసాదాలు అందించారు. ఆస్థాన మండపంలో వేదపండితులు ఆశీర్వదించారు.

అనంతరం ఆయనను శాలివాహన కుల సంఘ సభ్యులు సన్మానించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

నాకు శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడానికి కారణం అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రిలోకేష్ఇతర మంత్రులు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మొగిలి కి రావడం జరిగిందని కుమ్మరి వృత్తి తో మానవుల జీవన విధానంలో ముడిపడి ఉందని పుట్టుక నుండి చావు వరకు మనిషి



జీవితంతో కుమ్మరి వారు మట్టిని నమ్ముకుని మట్టితో తయారు చేసిన వస్తువులు తో బ్రతుకుతున్నారు జిల్లాలో శాలివాహన కులస్తుల వృత్తి సంబంధమైన సమస్యలు తెలుకోవడానికి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కుమ్మరి కులస్తులు అందరూ కలిసి కట్టుగా ఉండి సమస్యలపై పోరాడాలని నావంతు సహాయసహకారాలుఎల్లప్పుడూఉంటుందనితెలిపారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్,ఉమ్మడి చిత్తూరు జిల్లా కుమ్మరి (శాలివాహన) సంఘం అధ్యక్షుడు చలపతి,హరి, గుణశేఖర్,వెంకటాద్రి,గిరిబాబు,రవి,పూర్ణ,బాలాజీ, పాండు,చంద్ర,రాణి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణకు ముందు అవినీతి బాగోతం

## - ఏసీబీ వలలో చిక్కిన జగిత్యాల డీటీవో

జనసముద్రం న్యూస్ జగిత్యాల ఆగస్టు 7

జగిత్యాల జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జిల్లాకు చెందిన డీటీవో భద్రు నాయక్ లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా చిక్కారు.శశిధర్ అనే వ్యక్తి జేసీబీ యంత్రాన్ని విడుదల చేయించేందుకు డీటీవో రూ.22,000 లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం.

డ్రైవర్ ద్వారా డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అడ్డగించినట్టు తెలుస్తోంది.ఈ నెల 31న పదవీ విరమణకు సిద్ధమవుతున్న భద్రు నాయక్కు ఇదే చివరి రోజులు అనుకునేలోపే అవినీతి దెబ్బ తగిలింది.



ప్రస్తుతం అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన గంగాధర ఎస్సై వంశీకృష్ణ



జనసముద్రంన్యూస్ ఆగస్టు7 కరీంనగర్ జిల్లా గంగాధర

'సైబర్ జాగ్రూక్త దివస్'లో భాగంగా గంగాధర మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ ఇంటర్మీడియట్ కళాశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ బుధవారం రోజునసైబర్క్రైమ్అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ**

ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవి ఏ విధంగా జరుగుతున్నాయో వివరించడం జరిగింది.వ్యాపార పెట్టుబడిమోసం,పార్ట్-టైమ్ ఉద్యోగ మోసాలు, గుర్తింపు దొంగతనం, అనధికార క్రెడిట్ కార్డ్ వినియోగం, రుణ మోసాలు, నకిలీ రుణ యాప్లు ఆర్థిక ఉచ్చులు ప్రకటన మోసాలు,ఆన్లైన్లో డెలివరీ చేయని వస్తువులు/సేవలు, ఆన్లైన్ భద్రతా చిట్కాలు - డిజిటల్ ప్రపంచంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవడం అనే విషయల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈకార్యక్రమంలోకళాశాలప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మూగజీవి మృతి

జనసముద్రం న్యూస్ కొత్తగూడ (ఆగస్టు 7 )

కొత్తగూడెంమండలంలోనిపొగుళ్లపల్లి గ్రామ సమీపమున గల వజ్జోనివర్రే అను ప్రాంతంలో (కొత్తగా బ్రిడ్జినిర్మాణం చేసిన)దగ్గర ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు తగిలి గట్టి భద్రక్క అను వారి మేక చనిపోయింది.

చనిపోయిన మేక సుమారుగా పదివేల రూపాయలు విలువచేస్తుందని బాధితురాలు విలపించింది ఇప్పటికైనా విద్యుత్ శాఖ వారు ఇకముందుఎలాంటి ప్రమాదాలు జరగకుండా అక్కడ ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ని ప్రమాదం జరు గనంత ఎత్తులో నిర్మించాలని సమీప





గ్రామ ప్రజలు కోరుతున్నారు



# ఎమ్మెల్యే కసిరెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండా శ్రీను

వెల్దండ,ఆగస్టు,07(జనసముద్రం న్యూస్)

ఎమ్మెల్యే కసిరెడ్డి ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీను నాయక్ అన్నారు.బుధవారం మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీను మాట్లాడారు...కసిరెడ్డి నారాయణరెడ్డి ఎ మ్మెల్సీగా,ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజకవ ర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని అన్నారు.

సిసి రోడ్లు బిటి రోడ్ లు కసిరెడ్డి హయాంలోనే జరుగుతున్నాయని అన్నారు.రైతులకు సాగు నీరు అందించిన ఘనత ఆయనకే చెందుతుం దని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ పార్టీ కే సాధ్య మని,రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపిటిసి సర్పంచ్ జెడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ అభ్య ర్థులను గెలిపించాలని ప్రజలకు కోరారు.

# వివాహ వేడుకల్లో ఐజెయు జిల్లా అధ్యక్షుడు





కోరుట్ల నియోజకవర్గం,(ఆగస్టు 7)(జనసముద్రం న్యూస్ ):

మెట్పల్లి పట్టణంలోనిమెట్ టియుడబ్ల్యూజే(ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు మాసుల ప్రవీణ్ కూతురి వివాహ వేడుకలకు ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మెట్ పల్లి టి యు డబ్ల్యూజే ఐజేయు ప్రతినిధులు ఆయనకి సాదర స్వాగతం పలికారు.

ఐజేయు జిల్లా అధ్యక్షుడు చిటి శ్రీనివాసరావు నూతన దంపతులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఐజేయు జగిత్యాలజిల్లా కార్యవర్గ సభ్యులు,మెట్పల్లిప్రెస్క్లబ్కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి

(జనసముద్రం న్యూస్ )(ఆగస్టు 7):

ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని MRO ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమ0లో గద్దర్ చిత్రపటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ వైస్ చైర్మన్ షాహేద్, మరియు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జయశంకర్ సార్ జన్మదిన సందర్భంగా ఘన నివాళులర్పించిన



కల్వకుర్తి (జనసముద్రం న్యూస్ )(ఆగస్టు 7):

తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని MRO ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమ0లో ప్రో"జయశంకర్ సార్ చిత్రపటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ వైస్ చైర్మన్ షాహేద్, మరియు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం -అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం- చమర్తి జగన్ మోహన్ రాజు

## రాచపల్లిలో టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి మద్దతుగా తెలుగుదేశం నేతల ప్రచారం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 7:**
రాచపల్లి గ్రామంలో జడ్పిటిసి ఉపఎన్నికల ప్రచారాన్ని తెలుగుదేశంపార్టీనాయకులుమమ్మురంగానిర్వహించారు. టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి మద్దతుగా పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొని మద్దతు ప్రకటించారు.

ప్రచార కార్యక్రమంలో నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు, కొమరా వెంకట నరసయ్య, నరసింహారెడ్డి, బొబ్బిలిరాయుడు,ఎస్.వి. రమణ, మీనిగ వెంకటరమణ, ఈశ్వరయ్య, బోడ్డే వెంకటరమణ, బొడ్డే లక్ష్మీనారాయణ, నల్లగొండుసుబ్బారెడ్డి, మౌలాలి, చౌడయ్య తదితరులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిశారు.

ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, "సంక్షేమం-అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ" అని



పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలుగుదేశం పార్టీదే ప్రాధాన్యం ఉందని అన్నారు. అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలుపే ఒంటిమిట్ట మండలానికిమంచిరోజులు తీసుకురస్తుందని నాయకులు తెలిపారు.

ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన

## తెలుగుదేశం పార్టీకి ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకం

## - టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి గెలుపు కోసం నాయకుల కసరత్తు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 7:**
ఒంటిమిట్ట మండలంలో జరగనున్న జడ్పిటిసి ఉపఎన్నికను తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కార్యకర్తలంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన టిడిపికార్యకర్తలసమావేశంలోరాజంపేటపార్లమెంటు టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట అబ్జర్వర్‌చిట్టిబాబు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**
"ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నిక టిడిపికి అత్యంత



కీలకం. పార్టీ అధిష్టానం ఈ ఎన్నికకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి నాయకుడు, కార్యకర్త ఒంటిమిట్ట గెలుపులో భాగస్వామి కావాలి. ప్రతి ఓటర్ని తెలుగుదేశానికి ఓటు వేయించేలా ఇంటింటి గడప తొక్కాలి. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు వివరించాలి" అని హితవు పలికారు."తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం జెండాను రెపరెపలాడించాలి" అని చమర్తి సూచించారు.

అబ్జర్వర్ చిట్టిబాబు మాట్లాడుతూ, "ప్రజల మధ్యకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చించాలి. ఓటర్ల విశ్వాసం పొందగలిగితే గెలుపు సులభమవుతుంది" అన్నారు.

ఈసమావేశంలోకూటమి భాగస్వామి పార్టీల నేతలు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు

## బ్యాటరీలైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి వై. మధుమూర్తి విజ్ఞప్తి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఆగస్టు 7:**
ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై. మధుమూర్తి (స్వామి) ప్రచారాన్ని ఉధృతం చేశారు. తన ఎన్నికల గుర్తైన బ్యాటరీలైట్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు ఆకట్టుకునేలా తిరుగుతున్న ఆయన, గ్రామాల చుట్టూ తిరుగుతూ తన అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. "ప్రజల అభిమతమే నా బలం. ఎలాంటి పార్టీకి చెందినవాడిని కాదు. మీ సేవ కోసమే ఈ పోటీ. మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదాలూ అవసరం. నా గుర్తైన బ్యాటరీలైట్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి" అని ప్రజలను కోరుతున్నారు.

ఆగస్టు 12 జరిగే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి విజయం సాధించేందుకు సహకరించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. గ్రామీణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే అభిలాష తనదని స్పష్టం చేశారు. ప్రజల్లో మార్పు తెచ్చే శక్తి ఓటుదేనని ఆయన పేర్కొన్నారు.

## ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికకు ముందు పోలీసుల ఫ్లాగ్ మార్చ్, కార్డన్ & సర్చ్

## సమస్యాత్మక గ్రామాల్లో భద్రతాపరంగా కట్టుదిట్టమైన చర్యలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 7:**
ఈ నెల 12న జరగనున్న ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు.

ఈ నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చింతరాజుపల్లి, గాండ్లపల్లి, బోయపల్లిలో సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

జిల్లా ఎస్పీ ఇ.జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, కడప సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఈ ఫ్లాగ్ మార్చ్ మరియు కార్డన్ & సర్చ్ కార్యక్రమాలు చేపట్టారు. ప్రజల్లో నమ్మకాన్ని కల్పించేందుకు, ఎన్నికల సమయంలో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అనుకూల వాతావరణం సృష్టించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు.

కార్యక్రమంలో సీఐ బాబు, స్పెషల్ పార్టీ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే ఎవరినైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతకు తమ కట్టుబాటు పూర్తి స్థాయిలో కొనసాగుతుందని చెప్పారు. ఈ చర్యలతో సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న పోలీసులు, స్వేచ్ఛాయుత ఎన్నికల దిశగా మరో



ముందడుగు వేశారు.

## రాచపల్లిలో టిడిపి ఎన్నికల ప్రచారం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,ఆగస్టు 7,**
జడ్పీటీసీ ఉప ఎన్నిక లో భాగంగా రాచపల్లిగ్రామం లో జడ్పీటీసీ అభ్యర్థి మంటపంపల్లి ముద్దుకృష్ణరెడ్డి తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండలతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.గఫార్ రహిమాన్,ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగెలుపులో ప్రతి నాయకుడు, కార్యకర్త భాగస్వాములు కావాలని కోరారు. యం. పెద్ద సుబ్బయ్య, వి. నరసింహులు, బి. నాగరాజు,పాల్గొన్నారు.

## చంద్రబాబు అబద్దాల పుట్ట. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.

**జనసముద్రం న్యూస్ జూలై 7 పుల్లలచెరువు.**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాల పుట్ట అని,ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నాడని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి.చంద్రశేఖర్ ఆరోపించారు.మండల కేంద్రమైన పుల్లల చెరువులో బాబు ష్యూరిటీ...మోసం గ్యారంటీ కార్యక్రమం బుధవారం జరిగింది.

ఈకార్యక్రమానికిహాజరైన శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్‌కు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ,మహిళలు అడుగడుగునా పూలతో ఘన స్వాగతం పలికారు.గిరిజనయువకులు,మహిళలు కోలాటటం, నృత్యాలతో స్వాగతం పలికారు.గిరిజన మహిళలు, యువకుల కోలాటం,నృత్యాలు ఆకట్టుకున్నాయి. గిరిజనులు.తమసాంప్రదయమైనఎర్రటి తలపాగాను ధరింపజేశారు. ఈసందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీనిర్వహించారు.ఈసందర్భంగాఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ రోజు కార్యక్రమం ఆలస్యమైనా ఎర్రటి ఎండలో హాజరుకావడంజగనన్నపైఉన్నప్రేమేకారణమన్నారు. తనకు ఐదు మండలాల్లో పుల్లల చెరువు అంటే ప్రేమఎస్కువేనన్నారు.వైసిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తనపై చూపిన ప్రేమ,బాధ్యత,కార్యదీక్ష, చిత్తశుద్ధి తనను ఆకట్టుకున్నాయన్నారు.వైసీపీ పుట్టి 13 సంవత్సాలని,చంద్రబాబు పార్టీని లాక్కొని 40 సంవత్సరాలు అయిందన్నారు.

చంద్రబాబుకుటుంబమంతావచ్చి ఇక్కడ సమావేశం పెట్టినా ఇంతమంది రారని ఆయన అన్నారు. పొదిలిలో మంచం మీద కూర్చొని చంద్రబాబు ఫోటోలకు ఫోజులివ్వడంతోనే సరిపోయిందని



ఎద్దేవా చేశారు. చంద్రబాబు. వెన్నుపోటు, అవినీతి,అన్యాయంతప్పితేప్రజలకుచేసిందేమీలేదన్నారు.చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలన్నారు.తల్లికి వందనం పథకం ఆపార్టీ నాయకులు,కార్యకర్తలకు పరిమితమైందన్నారు. ఇంకా అనేకమందికి తల్లికి వందనం పథకం డబ్బులు అండలేదన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు చేసిన మోసాలను గ్రామాల్లో ఇంటింటికితిరిగితెలియజేయాలన్నారు.ఎర్రగొండపాలెం ఎఎంసి చైర్మన్ పదవి రిజర్వేషన్ ద్వారా ఎస్టీ కి వస్తే టిడిపి నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓసి కి మార్పించారన్నారు. వైసిపి మండల కన్వీనర్ పద విని బీసీలకు ఇచ్చామన్నారు.ఏఎం సి మాజీ వైస్ చైర్మన్,మండల సీనియర్ నాయకులు,దివంగత నేత కంచర్ల.వీరయ్య పార్టీ కి చేసిన సేవలు మారువలేనివన్నారు.పార్టీ కోసం ఆయన ప్రాణాలను సైతం త్యాగం చేశారన్నారు.ఆ మహానాయకుని పార్టీ సేవల ఫలితంగా ఈ రోజు మండల కన్వీనర్ పదవి బీసీ లకు దక్కిందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఉడుముల. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,టిడిపి హయాంలో ఎంత అవినీతి జరుగుతుందో అందరికి తెలుసన్నారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గురించి అవాకులు, చవాకులు పేలు తున్నారన్నారు. ఎమ్మెల్యేకు టిడిపి ఇంచార్జి సమాధానం చెప్పాలని,పార్టీ చెంచాగాళ్లతో మాట్లాడించడం సిగ్గుచేటన్నారు.2029 లో తొమ్మిది పార్టీ లు ఏకమైనా జగన్మోహనరెడ్డి చేతిలో చావు దెబ్బ తినక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోవైపాలెం,పుల్లలచెరువు,త్రిపురాంతకం, పెద్దదోర్నాల,పెద్దారవీడు మండల కన్వీనర్లు ఏకుల. మునలారెడ్డి,దోమకాలు వెంకటేశ్వర్లు,పొలిరెడ్డి రమణారెడ్డి,కృష్ణారెడ్డి,రాష్ట్రమహిళా విభాగం నాయకురాలు ఉడుముల. అరుణారెడ్డి,మాజీ ఎంపిపి మోర్తాల. సుబ్బారెడ్డి,ఆవుల.కోటవీరారెడ్డి,భూమిరెడ్డి. సుబ్బారెడ్డి,తమ్మినేని.సత్యనారాయణరెడ్డి,ఆవుల.రమణారెడ్డి,తాళ్లపల్లి.సత్యనారాయణ,కొర్లకుంట.జానకీరఘు,లింగంగుంట్ల.రాములు,వేముల.వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆవుల.రమణారెడ్డి, ముద్దా వాసు, కంచర్ల దినేష్, ఏడుకొండలు, కుడుముల కాశయ్య, వేముల రవణమ్మ, కోఆప్షన్ సభ్యులు షేక్ బాజీ, షేక్ యూసఫ్ సాహెబ్, కాశీం, లింగంగుంట్ల ప్రసాద్, కుడుముల సుందరరావు, గొడుగు అంజి, వంకర పోయిన అంజి, దాసి హనుమంతరావు, కాస హనుమంతరావు, నీలం దానియేలు,కాయకోకుల బచ్చయ్య, హరి నాయక్, లక్ష్మానాయక్ కాసా రామాంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వేపకంపల్లి ఎంపీటీసీగా బొల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు ఏకగ్రీవం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఆగస్టు 7**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని వేపకంపల్లి గ్రామానికి ఎంపీటీసీ గా ప్రస్తుతం ఉన్న కొక అక్కమ్మ మరణించడంతో.. ఎంపీటీసీ స్థానాన్ని పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ ఉత్వరులు జారీ చేసిన విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగా వేపకంపల్లి గ్రామానికి చెందిన బొల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు శుక్రవారం తెలుగుదేశం పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఎన్నికల అధికారి సిద్ధ లింగమూర్తి చేతుల మీదగా వేపకంపల్లి ఎంపీటీసీగా ఏకీగ్రీవంగాఎన్నికైనట్లుడిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీకి ఏకగ్రీవంగా ఎన్నికైన బొల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు కు కూటమి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య , చప్పిడి రాము, మునుగోటి సత్యం, మండల అధ్యక్షుడు గోళ్ళ. సురేష్ యాదవ్,ఉన్నం.లక్ష్మీనారాయణ బొల్లినేడి కోటేశ్వరరావు కందిమల్ల లక్ష్మయ్య, మల్లయ్య తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## యడం శివ బౌతికాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 7**
రాయచోటి పట్టణం మసాపేటలో బుధవారం రోజు యడం శివ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు విచ్చేసి బౌతికాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## రబీ కాలానికి వరి పంట సాగుకి సాగర్ నీరు విడుదల చేయడం సాధ్యం కాదు

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 07.**
పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కలిసి వ్యవసాయ శాఖకుసంబంధించిసమీక్షసమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారులకు జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించి రైతులకు సమాయత్తం చేయుటకు వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించి సమీక్ష సమావేశంలో చర్చించారు.

జిల్లావ్యాప్తంగా వర్షపాతం నమోదు, సాధారణ పంట సాగు విస్తీర్ణం, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎరువుల లభ్యత, కౌలుదారు హక్కు పత్రములు, కౌలు రైతులకు పంట రుణములు పంపిణీ మొదలైన కార్యక్రమాలపైవ్యవసాయఅధికారులని సమీక్షించడం జరిగినది.

ఈ ఖరీఫ్ సీజన్లో పొగాకు పంట సాగుని పూర్తిగా



నిషేధించాలని మరియు రబీ కాలానికి వరి పంట సాగుకి సాగర్ నీరు విడుదల చేయడం సాధ్య పడదని,రైతులకివ్యవసాయఅధికారులు,గ్రామస్థాయి లో వ్యవసాయ సహాయకులు తెలియచేయాలని ఆదేశించడం జరిగింది.

ఆగస్టు నెలలో వివిధ పంటల సాగు విస్తీర్ణం పెరుగు తున్నందునవాటికిసరిపడాఎరువులు,పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ప్రతి 10రోజులకి ప్రవేట్ రిటైల్ డీలర్ షాపులని తనిఖీ చేయాలని సూచనలు జారీ చేశారు.

వ్యవసాయసహాయసంచాలకులుమరియు వ్యవసాయ అధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం రైతులకి ఫీల్డ్ లెవల్లో అందుబాటులో ఉండవలెనని సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు మాట్లాడుతూ కలెక్టర్‌ఆదేశాలమేరకుమండలవ్యవసాయఅధికారులు రైతులకి తగిన సూచనలు సలహాలు అందజేస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్ట వలెనని, రైతు వారీగా ప్రత్యామ్నాయపంటలుసాగువివరాలనుసేకరించాలని తెలియ జేశారు.

ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకి సకాలంలో విత్తనములు ఎరువులు,పురుగు మందులు అందజేసే ప్రణాళిక లు రూపొందించు కొని, రైతులకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట నూతన సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన



**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 07**
రాజంపేట సబ్ డివిజన్ నూతన సబ్ కలెక్టర్ గా నియమింపబడిన హెచ్ ఎస్ భావన, బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేటసబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావనని అభినందించి, రాజంపేటడివిజన్అభివృద్ధికికృషిచేయాలనిసూచించారు.

## ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగస్టు 7:**
అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో ఇంజనీరింగ్ విద్యార్థిని శ్రావణి(21) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కలకలం రేపుతోన్న ఘటనపై పోలీసుల కథనం. మదనపల్లి పట్టణం రామారావు కాలనీలో కాపురం ఉంటున్న సుధాకర్ కుమార్తె రెడ్డి శ్రావణి పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో థర్డ్ ఇయర్ చదువుతోంది. శ్రావణి తల్లి చనిపోవడంతో బిడ్డల్ని మగ్గాలు నేసి తండ్రి చదివిస్తున్నాడు. చదవడం కష్టంగా ఉందని సూసైడ్ లెటర్ రాసి ఇంట్లోనే ఆత్మహత్య చేసుకుంది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## "విశ్వ జనని సేవా రత్న అవార్డు" కు ఎంపికైన ఓరుగంటి చెన్నకేశవరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 7 :**

విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేయబడుతున్న "విశ్వ జనని సేవారత్న అవార్డు"కు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం నుంచి సీనియర్ జర్నలిస్ట్, సామాజిక సేవా కార్యకర్త ఓరుగంటి చెన్నకేశవరావు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈ నెల 20వ తేదీన, హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలోనిపొట్టిశ్రీరాములుతెలుగువిశ్వవిద్యాలయంలోవిశ్వజననిఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో అందించనున్నారు. ఇది ఆయన జర్నలిస్ట్ మరియు సామాజిక రంగాల్లో ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న సేవలకు ఒక నిదర్శనంగా నిలుస్తుందని విశ్వాసం. ఈ సందర్భంగా ఓరుగంటి చెన్నకేశవరావు స్పందిస్తూ "గత 20 సంవత్సరాలుగా వివిధ తెలుగు దినపత్రికలలో రిపోర్టర్ గా పని చేస్తూ లయన్స్ క్లబ్, వాసవి క్లబ్, ఆవోప, ఆర్యవైశ్య సంఘాల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ దేవాలయాల్లో భక్తులకు సేవలందిస్తున్నాను.

ఈ ప్రయాణంలో పలు గుర్తింపులు, అవార్డులు అందుకున్నాను. ఇప్పుడు విశ్వ జననీఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకటించిన 'సేవారత్న అవార్డు' నాకు ఎంతో గౌరవంగా, సంతోషంగా ఉందనీ,ఇది నా సేవా పథానికి మరింత బాధ్యతను కలిగించేదిగా భావిస్తున్నాను" అని చెన్నకేశవరావు తెలిపారు. సేవలో స్ఫూర్తిగా నిలుస్తున్న ఓరుగంటి చెన్నకేశవరావు కు పలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు, పలు దినపత్రికల విలేకరులు అభినందనలు తెలియజేశారు.

## చీకటి పడితే చాలు దోమలు దాడితో అల్లాడిపోతున్న లింగాపురం గ్రామ ప్రజలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, ఆగష్టు7:**

పల్నాడుజిల్లామాచర్లమండల పరిధిలోని లింగాపురం గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం వలన గ్రామంలో విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి. ఓ పక్క వర్షాకాలం.. ఇంతవరకు సైడ్ కాలువల పూడికతీత చేయలేదు, కనీసం దోమల మందు కూడా పిచికారి చేయలేదు. స్కూలుకి వెళ్ళాలంటే సైడ్ కాలువలు దాటుకొని వెళ్ళాల్సిన పరిస్థితి. దీంతో పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు. గత రెండు రోజులు క్రితం ఆ సైడ్ కాలువ మురుగు నీరు వలన ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి సైడ్ కాలువ దాటే క్రమంలో కాలుజారి సైడ్ కాలువలో పడ్డాడు. ఇంత ఘోరమైన పరిస్థితి కళ్ళ ఎదురుగా కనిపిస్తున్నా గానీ గ్రామస్థాయి అధికారులు పట్టించుకోక పోవడం దుర్మార్గమైన చర్య. గ్రామంలో సైడ్ కాలువల నీరు రోడ్లపైకి వస్తున్నాయి, ఆ నీరు పేరుకొని పోయి దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయంలోకి వెళ్లాలంటే





గ్రామ ప్రజలు భయప్రాంతులకు గురవుతున్నారు. ఆ సైడ్ కాలువలో నుంచి పొంగుతున్న మురుగునీరు వల్ల ఇక్కడ కాలుజారి కింద పడిపోతున్నామని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పంచాయితీ కార్యాలయం నందు మురుగునీరు ప్రవహిస్తుంటే పట్టించుకోని అధికారులు ఎందుకు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇంత జరుగుతున్నా గానీ కనీసం మండల అభివృద్ధి అధికారి గ్రామం వైపు తొంగి కూడా చూడటం లేదు. లింగాపురం గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి పట్టించుకోకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని లింగాపురం గ్రామ ప్రజలు తెలిపారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక సెమినార్

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్టు:07**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక సెమినార్ ను వై చైతన్య మురళి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాకినాడ వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకువ్యక్తిత్వ వికాసము మరియు చదువుపై ఏకాగ్రత చదివిన అంశాలు ఎక్కువ కాలం గుర్తుంచుకొనుటకు చదువు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఆహాదకరముగా వివరించినారు బాల్య వివాహములను నిర్మూలించాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుట గురించి తెలియజేసినారు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసము మరియు పర్యావరణం పై వివిధ ప్రశ్నలు అడిగి వారికి బహుమతులు ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో శ్రీమతి డి సుధా ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ రంగంపేట వారు మరియు సిబ్బంది ప్రధానోపాధ్యాయులు శ్రీ పప్పు శ్రీనివాసరెడ్డి,స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వరరెడ్డి మరియు పాఠశాల



సిబ్బంది అందరూ పాల్గొన్నారు

## ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన పోలిన శ్రీనివాసరావు



**జనసముద్రం న్యూస్,ఆగస్టు 7**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

నూతనం గా ద్వారకా తిరుమల సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన తిమ్మాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడుపోలినశ్రీనివాస రావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సమక్షం లో స్వీట్ పంచుకుని వారి సంతోషాన్ని పంచుకున్నారు . ద్వారక తిరుమల సొసైటీ ఏర్పడినప్పటి నుంచి ఈ గ్రామానికి మొదటి సారి చైర్మన్ అవకాశం కల్పించిన గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు కి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి గ్రామ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు సక్రమంగా నిర్వర్తించి రైతులందరికీ మేలు చేస్తాను అని తెలిపారు .

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,నీటి సంఘం అధ్యక్షులు ఆచంట సోమకేశవరావు,మాజీఎంపీపీ ఏపూరిదాలయ్య,మాజీ ఎం పీ టీ సీ పెండ్లి నాగరాజు , సీనియర్ నాయకులుగరిమెళ్ళరాంబాబు,ఆచంటసత్యనారాయ ణ ,కానుమిల్లి విష్ణు ,కొయ్యలముడి రాంబాబు , బోళ్ళ సత్యనారాయణ ,ఘంట రాజు , ఆచంట దుర్గారావు ,గ్రామ పార్టీ యువత వసంత ,శేఖర్ ,రాంబాబు,శ్రీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం ఆలయంలో పవిత్రోత్సవాలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 7**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉప దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు జగన్నాథ స్వామి వారి ఆలయము లక్ష్మీపురం శ్రీ స్వామివారి పవిత్రోత్సవములు ఈనెల 18 నుండి 21 వరకు వీటిని జరపనున్నారు. 18 న అంకురార్పణ, 19న పవిత్రాది వాసం, 20న పవిత్రారోపణ ,21న మహా పూర్ణాహుతి తో ఉత్సవాలు ముగిస్తాయి . అని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి



తెలిపారు.

## పి4 పై గ్రామపంచాయతీ సెక్రటరీలు దృష్టి సారించాలి






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు7**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 విధానం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో కే ఉషారాణి తాసిల్దార్ క్రాంతి కుమార్ అన్నారు మండల పరిషత్ ప్రధాన కార్యాలయం నందు సెక్రటరీలు, అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ పీ 4 పథకం ద్వారా పేద ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సచివాలయం సిబ్బందితో మీరు ముందుకు తీసుకెళ్లాలన్నారు మండల వ్యాప్తంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి తెలియజేయాలన్నారు ఈ పథకం ద్వారా వారి కుటుంబాలను బంగారు కుటుంబాలుగా చేయాలన్నారు అర్హులైన ప్రతి ఒక్కరి కి న్యాయం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమం అధికారులు ముందుండి విజయవంతం చేయాలని అందుకు రెవెన్యూ సిబ్బంది కూడా సహకరిస్తారని ఆయన తెలియజేశారు ఆర్డబ్ల్యూఎస్ కిషోర్ కుమార్ సచివాలయం సిబ్బంది మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సి పి ఐ పార్టీ రాష్ట్ర నాయకులు
## బొల్లోజు అయోధ్య చారి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది తుమ్మల



**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 07 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు పినపాక నియోజకవర్గం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి వారి మృతి సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటు అన్నారు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తుమ్మల తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



# కేసీఆర్‌ని ముట్టుకుంటే.. తెలంగాణ తగలబడిపోద్ది మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్. (జనసముద్రం న్యూస్) ఆగస్టు 07

కేసీఆర్‌ని ముట్టుకుంటే.. తెలంగాణ తగలబడిపోద్ది అని జీవన్ రెడ్డి అన్నారు

ఈ మేరకు.. రేవంత్ సర్కార్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి

కేసీఆర్‌ను అరెస్ట్ చేసి.. రేవంత్ రెడ్డి రాక్షస ఆనందం పొందాలని కుట్రలు పన్నుతున్నారు

అది పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ప్రతీకారం తీర్చుకోవడానికి కాంగ్రెస్ సిద్ధం చేసిన మిషన్

ఆరు సంవత్సరాల కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు.. వంద సంవత్సరాల కన్నీళ్లను తుడిచేశాయి

కాళేశ్వరం ప్రాజెక్టు గొప్ప జలశక్తి వనరు.. రాష్ట్రానికి ప్రపంచ ఖ్యాతి తెచ్చిపెట్టిన కీర్తి కిరీటం అలాంటి ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్‌ని టచ్ చేస్తే.. తెలంగాణ తగలబడిపోతుందని వార్నింగ్

ఈ మేరకు.. రేవంత్ సర్కార్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి




కేసీఆర్‌ను అరెస్ట్ చేసి.. రేవంత్ రెడ్డి రాక్షస ఆనందం పొందాలని కుట్రలు పన్నుతున్నారు

అది పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ప్రతీకారం తీర్చుకోవడానికి కాంగ్రెస్ సిద్ధం చేసిన మిషన్

ఆరు సంవత్సరాల కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు.. వంద సంవత్సరాల కన్నీళ్లను తుడిచేశాయి

కాళేశ్వరం ప్రాజెక్టు గొప్ప జలశక్తి వనరు.. రాష్ట్రానికి ప్రపంచ ఖ్యాతి తెచ్చిపెట్టిన కీర్తి కిరీటం అలాంటి ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్‌ని టచ్ చేస్తే.. తెలంగాణ తగలబడిపోతుందని వార్నింగ్

# శాశ్వత నిత్య అన్నదానం లో ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం

రైల్వే కోడూరు (జనసముద్రం న్యూస్) ఆగస్టు 07

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు

06=08-2025 నుండి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం వారాంతపు అన్నదానం అనగా ప్రతి వారంలో ఒక్కరోజు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వారి సహాయ సహకారాలతో వారంలో ఒక్కరోజు అన్నదానం ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వారి బృందం ద్వారా శాశ్వత నిత్యఅన్నదానఆశ్రమంలోవారాంతపు అన్నదాతలుగా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ప్రత్యేక గుర్తింపు పొందారు గత నాలుగు సంవత్సరాల నుండి నెలలో అనగా మాసంలో మూడు రోజులు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వారిద్వారాశాశ్వత నిత్య అన్నదానం నందు నాలుగు సంవత్సరాల నుండి నెలలో మూడు రోజులు నమోదును ప్రతివారంవారంలో ఒక్కరోజుగా ఆగస్టు నెలనుండిజరిపిస్తున్నట్లుచైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామివారి ఆశ్రమంలో అన్నసంతర్పణ సమయంలో తెలిపారు



గత నాలుగు సంవత్సరాలగా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం నెలలో మూడు రోజులు అన్నదానం జరిపిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నకు అండగా నిలిచారు ఆగస్టు ఆరో తారీకు నుండి అనగా 06-08-25,నుండి వారాంతపు అన్నదానం ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వారి ద్వారా జీవనజ్యోతి ఆనందనిలయంశాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో జరిపిస్తున్నట్లు ఇలాగే అన్నదాతలు ఎవరైనా వారాంతపుఅన్నదాతలుగానుమాసాంతపుఅన్నదాతలుగాను అలాగా వారికి అనుకూలమైన రోజులలో శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అన్నదానం జరిపించుటకు గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం వర్కింగ్




మేనేజర్ రఘురామయ్య, ఫుడ్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆర్గనైజర్ పుల్ల గంటి సిద్ధమ్మ డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు ప్రత్యేక అన్నసంతర్పణంలో భాగంగా తెలిపారు ఎవరైనా దయాదాతృ హృదయంతో దానగుణంతో దాతలుగా అన్నదాతలుగా మరియు ఏ ఇతర వస్తు దాతలు గాని మంచాల దాతలు గాని పరుపుల దాతలు గాని దిండులు దాతలు గాని నిత్యవసర సరుకులు దాతలు గాని ముందుకు వచ్చి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదానఆశ్రమంలోనమోదుచేసుకునిజరిపించుటకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నారు దాతలు

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు**

9703105755,7386101853,9030068619,7893603901,9440883354.

# గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం: ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఆగస్టు 07

ఉట్నూర్: తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క స్మరించుకున్నారు.బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా సుగుణక్క గుర్తు చేసుకున్నారు.పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్



విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని అన్నారు.పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు.ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవలకు గుర్తింపుగా కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు, సినీ ప్రముఖులకు అందించడం జరిగిందన్నారు.గద్దర్‌జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, వారి ఆలోచనలు,ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గద్దర్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, సంతోష్ జాదవ్,పరత్వాగ్ విశాల్,గేడాం శ్రీధర్, కనక సుదర్శన్, తిత్రే గోవింద్,వినోద్, శోభ తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ కాలనీ మొదటి వార్డులో కనీసం మోరీలు లేవు
## -షేక్ రియాజ్ అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఆగస్టు.07)జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ మొదటి వార్డులో కనీస మోరీలు లేని పరిస్థితి ఉంది.అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని మొదటి వార్డుగా ఉన్న అభివృద్ధి పటంలో చూసుకుంటే చివరి స్థానంలో ఉంది.40 సంవత్సరాలు చరిత్ర గల అర్బన్ కాలనీ మొదటి వార్డులో ఇప్పటివరకు కనీసం మోరీలు లేని పరిస్థితి ఉంది.అనేకమంది పాలకులు మారుతున్నారు.

నాయకులు మారుతున్నారు.కానీ ప్రజల సమస్యలు మాత్రంమారడం లేదు.అనేకసార్లు పై అధికారులకు మోరీల సమస్యల పట్ల వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.నిరసనలు దీక్షలు చేయడం జరిగింది కానీ,ఇప్పటివరకుఏ అధికారులు గాని పట్టించుకున్న పరిస్థితి లేదు.కనీస అవసరాలు అయినా మోరీలు లేక,ప్రజలు వారి ఇళ్ళ ముందు మురికి నీళ్లను నిలువ ఉంచుతున్నారు.మురికి నీళ్లలో అనేక రకాలైన కీటకాలు,దోమలు,పందులు,కుక్కలు దొర్లి ప్రజల అనారోగ్య పరిస్థితి కారణమవుతున్నాయి.

ఎన్నికల ముందు మాత్రమే మొదటి వార్డు ప్రజలు నాయకులకు కనిపిస్తున్నారు.ఈ మోరీల సమస్యల పట్ల అధికారులు వెంటనే స్పందించాలని అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ కోరుతుంది.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హెల్త్ క్యాంప్

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7:

భీమారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రోజున జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ముస్తఫా ఆధ్వర్యంలోవైద్యశిబిరం నిర్వహించారు, వైద్యాధికారి ముస్తఫా మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఉమ్మడి జైపూర్ మండల వ్యాప్తంగా నులి పురుగు నివారణ లోభాగంగా పాఠశాల లో మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు,

ఈకార్యక్రమంలోభీమారం ఎంపీడీవో మధుసూదన్, భీమారం మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్,



వైద్య సిబ్బంది రజిత, వేణు, మమత, వాణి, జ్యోతి,



మరియా పాల్గొన్నారు

# ఆర్నకొండ శివారులో వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం ఆర్నకొండ శివారులో గల వ్యవసాయ బావిలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి శవం తేలుతూ కనిపించింది. ఇట్టి వ్యక్తి కి సుమారు నలభై నుండి నలభై ఐదు సంవత్సరాలు వయస్సు ఉండి, ఒంటిపై బిస్కెట్ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎడమ చేతికి ఓం సింబల్ కల ఆరంజ్ రంగు దారం కలదు. ఇట్టి విషయంపై ఆర్నకొండ పంచాయితీ సెక్రటరీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఇట్టి వ్యక్తి వివరాలు తెలిసిన వారు

కింద తెలిపిన పోలీసులు అధికారుల కి సమాచారం అందించగలరు. ఎస్సై చొప్పదండి 8712670766, సిఐ



చొప్పదండి 8712670721.

# కరీంనగర్- జగిత్యాల NH 563 హైవే రోడ్డుపై విరిగిపడిన చెట్టు గంగాధర పోలీసుల తక్షణ స్పందన



జనసముద్రం న్యూస్ ఆగస్టు7 కరీంనగర్ జిల్లా గంగాధర

కరీంనగర్ నుండి జగిత్యాల వెళ్ళే NH 563 హైవే రోడ్ మధురానగర్ శివారులో గల భారత్ పెట్రోల్ బంకు దగ్గర్లో బుధవారం రాత్రి గాలికి రోడ్డు మీద అడ్డంగా బారి చెట్టు విరిగి పడగా రోడ్డు మీద ట్రాఫిక్ జామ్ అవుతుందని సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై వంశీకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని రోడ్ పైన ఉన్న చెట్టును JCB సహాయంతో చెట్టును పక్కకు తీసి వాహనాల రాకపోకలు తిరిగి పునరుద్ధరించడం జరిగింది.

# స్వర్ణ గిరి శ్రీమన్నారాయణ దేవాలయంలో గిరి ప్రదర్శన
## శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం కావున భక్తులందరూ పాల్గొనాలి

జనసముద్రం న్యూస్ ఆగస్టు7

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో జై శ్రీమన్నారాయన స్వర్ణ గిరి దేవాలయంలో ఆగస్టు 09 2025 శనివారం రోజు శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం కావున ఉదయం 6:00 గంటలకు తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం కలదు. ఆ రోజు వేకువజామున స్వర్ణగిరి దివ్య క్షేత్రంకు రాగలరు. గమనిక 9వతేదీన గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులందరూ హిందూ సాంప్రదాయ దుస్తులతో స్వామివారి పాదాల వద్దకు రాగలరు మనవి



# కొడుకును బాగా చూసుకో.. అంటూ వివాహిత సూసైడ్

జనసముద్రం న్యూస్ శంకరపట్నం ఆగస్టు6

కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రావ్య (27), ధర్మతేజ్ 2020లో ప్రేమ పెళ్లి చేసుకున్నారు. కొడుకు పుట్టాక భర్త దుబాయ్‌వెళ్లాడు.భార్యమరొకరితోఫోన్లో మాట్లాడుతోందనే అనుమానంతో వేధించేవాడు. దీంతో 'దేవుడిపై ప్రమాణం చేసి చెబుతున్నా నేను ఎవరితోనూ మాట్లాడట్లేదు. నేను చనిపోయాక నా ఫోన్ చూడు నిజం తెలుస్తుంది. కొడుకును బాగా చూసుకో. నువ్వు టెన్షన్ పడకు' అని సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకుంది.

# అమరువీరుల స్థూపం గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన నాయకులు



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద అమరవీరుల స్తూపం వద్ద శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి యువసేన అధ్యక్షుడుహీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో యుద్ధనౌక గద్దర్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికిఘనంగా నివాళులు సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దేవరకొండ నరసింహ చారి శివుడు శివకుమార్, శీను, సంపత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కల్తీ మద్యం గుట్టు రట్టు

రాజన్న సిరిసిల్లా జిల్లా,వేములవాడ అర్బన్,
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07

వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో కల్తీ మద్యం తయారీ వ్యవహారాన్ని ఎక్సైజ్ పోలీసులు భగ్నం చేశారు. బ్రాండెడ్ మద్యం సీసాలను సేకరించి వాటిలో నీళ్లు, చీప్ లిక్కర్ నింపి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు..

ఇద్దరు నిందితులు గత ఆరు నెలలుగా ఈ కల్తీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు.

స్థానిక సమాచారం మేరకు నిందితుల ఇంటిపై దాడి నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు పెద్దఎత్తున ఖాళీ మద్యం సీసాలు, కల్తీ లిక్కర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు.




ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్‌అధికారులుమీడియాసమావేశంలో హెచ్చరించారు.

# మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు



రాయికల్. జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07

రాయికల్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ గారికి జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గారు ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గారు,మేనేజర్‌వెంకట్ వార్డుఆఫీసర్ల్ శేఖర్,అశోక్, పోచయ్య ,నరేష్ ,విజయ్,md రాజాక్,హరీశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram